
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 12, జనవరి 2024 16 పేజీలు



# మనో హరంగా రామయ్య కళ్యాణం

16వ పేజీలో...



# గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా.. సస్యశ్యామలం

- ప్రాజెక్టు ద్వారా 10 లక్షల ఎకరాలకు సాగునీరు
- 3 పంప్ హౌస్‌ల నిర్మాణాలు పూర్తి
- ఇప్పటి వరకు రూ. 7500 కోట్లు ప్రాజెక్టుకు వెచ్చించాం
- యాతాలకుంట టన్నెల్ యుద్ధ ప్రాతిపదికన నిర్మించండి
- విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల వెల్లడి
- ఉప ముఖ్యమంత్రి భట్టితో ఫోన్ ద్వారా రూ.70 కోట్లు విడుదల చేయించిన తుమ్మల

**సత్తుపల్లి, జనవరి 11, ప్రభాతవార్త:** సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నామని వ్యవసాయ, సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.



2వ పేజీలో...



ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు కమిటీ ఏర్పాటు

జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

## ప్రభుత్వ స్థలాల రక్షణ దిశగా

# పటిష్ట చర్యలు

**ఖమ్మం,జనవరి 11, ప్రభాతవార్త :** ప్రభుత్వ స్థలాల రక్షణ దిశగా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారం తెలిపారు. ఖమ్మం నగర పరిధిలో విలువైన ప్రభుత్వ స్థలాల రక్షణకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఆదేశాల మేరకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు కలక్టర్ పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, నీటిపారుదల, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులతో ప్రభుత్వ స్థలాల రక్షణ చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ అభివృద్ధి పనులకు ప్రభుత్వ స్థలాల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందన్నారు. ఖమ్మం నగర పరిధిలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ఖమ్మం మున్సిపల్ కమిషనర్ చైర్మన్‌గా, ఖమ్మం ఆర్డీవో మెంబర్ కన్వీనర్‌గా, నగర ఏసీపీ, ఖమ్మం అర్బన్ తహశీల్దార్, నగరపాలక సంస్థ

2 లో..



2 లో..

## ఖమ్మం డిసిసిబి ఛైర్మన్ "కూరాకుల"పై

# అవిశ్వాసం

**రఘునాథపాలెం ప్రభాతవార్త, జనవరి 11:** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం సొసైటీ పాలకమండలిలో తిరుగుబావుటా ఎగురవేసారు. ఈ సొసైటీలో ఏకగ్రీవంగా ఎన్నికై ఖమ్మం డిసిసిబి ఛైర్మన్‌గా కొనసాగుతున్న కూరాకుల నాగభూషణంపై డైరెక్టర్లు మూకుమ్మడిగా ఈ నిర్ణయం తీసుకున్నారు.



- వి వెంకటాయపాలెం సొసైటీలో పాలక మండలి తిరుగుబాటు
- పిఏసియస్ అధ్యక్షుడిని పదవీచ్యుతుడిని చేయాలని ఫిర్యాదు
- డిసివోను ఆశ్రయించిన 11 మంది డైరెక్టర్లు
- అవిశ్వాసం తేదీ నిర్ణయించాలని వినతిపత్రం
- కోర్టును ఆశ్రయించే యోచనలో కూరాకుల
- నోటీస్ జారీ కోసం ఎదురుచూపులు



16లో...

## సకాలంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

-మణుగూరు ఏరియా మినిస్టీరియల్ స్టాఫ్ సమావేశంలో డీజీఎం(పర్సనల్) సలగల రమేష్

## పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు





9లో...



## భద్రాద్రి రామయ్య సేవలో ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్



9లో...

# గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ గోదావరి జలాలలతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని అధికంగా ఉన్న గిరిజనులకు ఈ నీటి ద్వారా పంటలు సాగు చేసుకునే సౌకర్యం కలుగుతుందని, తన రాజకీయ కోరిక సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడమేనని తుమ్మల అన్నారు. సత్తుపల్లి మండలం, యాతాలకుంట సమీపంలోని సీతారా మ ప్రాజెక్టు టన్నెల్ నిర్మాణ పనులను సత్తు పల్లి, అశ్వారావుపేటల ఎమ్మెల్యేలు డా. మట్టా రాఘమయి దయానంద్, జారె ఆదినారాయణతో ప్రాజెక్టు ఎస్.ఇ కె. శ్రీనివాసరెడ్డి వారి సిబ్బంది తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రాజెక్టు నిర్మాణ పనుల పరిశీలన అనంతరం మంత్రి తుమ్మల హెచ్.ఇ.ఎస్ కంపెనీ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులకు ఇప్పటి వరకు రూ 7500 కోట్లు వెచ్చించి బూర్గంపాడు దగ్గర బిజి కొత్తూరు, ములకలపల్లి మండలంలోని పూసిగూడెం, కమలాపురం వద్ద మూడు పంప్ హౌస్‌లు నిర్మాణాలు పూర్తయ్యాయని, నాల్గవ పంప్ హౌస్ గండుగులపల్లి వద్ద నిర్మాణాలు జరుగుతున్నాయని తుమ్మల అన్నారు. యాతలకుంట వద్ద నిర్మిస్తున్నటువంటి 1.78 కి. మీటర్ల దూరంలో టన్నెల్ నిర్మాణాలు ఇప్పటి వరకు 180 మీటర్లు పూర్తయ్యాయని, మిగతా పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు మరియు ఏజెన్సీ కాంట్రాక్టర్లను మంత్రి తుమ్మల కోరారు. సత్తుపల్లి ట్రంక్‌కు నీళ్ల రావాలంటే యాతాలకుంట వద్ద నిర్మించే ఈ టన్నెల్ కీలకమైందని ఈ టన్నెల్ పూర్తయితేనే సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా గోదావరి జలాలు రావడంతో బేతుపల్లి చెరువు మరియు ఎన్టీఆర్ కెనాల్ మరియు లంకా సాగర్ వరకు నీళ్లు చేరుకుంటాయని మంత్రి తుమ్మల అన్నారు. టన్నెల్ నిర్మాణాలను రెండు వైపుల నుండి పనులు ప్రారంభించి నిత్యం అధికారుల పర్యవేక్షణలో టన్నెల్ నిర్మాణాలు యుద్ధ ప్రాతిపధికన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను మరియు కాంట్రాక్ట్ ఏజెన్సీలను మంత్రి తమ్మల కోరారు.

సీతారామ ప్రాజెక్టు లింక్ కెనాల్‌కు టెండర్లు పిలవాలని ఈ మెయిన్ కెనాల్ ఎన్ఎస్‌పి ద్వారా వైరా ప్రాజెక్టుకు నీళ్లు నీళ్లు ఇచ్చే అవకాశం ఉందని మంత్రి తుమ్మల అన్నారు. ఈ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన భూ నిర్వాసిత రైతులైన దమ్మపేట, అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి, సత్తుపల్లి మండలాలకు చెందినటువంటి రైతాంగానికి పెండింగ్‌లో ఉన్న రూ. 70 కోట్లను వెంటనే విడుదల చేయాలని, ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్కతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చరవాణి ద్వారా మాట్లాడి విడుదల చేయించారు. ఇప్పటి వరకు ఈ మండలాలకు చెందిన రైతులకు నష్ట పరిహారం చెల్లించకపోవడంతో ప్రాజెక్టు పనులు జరగలేదు. మంత్రి తమ్మల ఆదేశాలతో ఈ నిధులు విడుదల కానుండటంతో పనులు శరవేగంగా అధికారులు మరియు ఏజెన్సీ కాంట్రాక్టర్లు నిర్మాణాలు పూర్తి చేయను న్నారు. ఈ సమావేశంలో సత్తుపల్లి, అశ్వారా వుపేట ఎమ్మెల్యేలు డా. రాఘమయి దయా నంద్, జారె ఆదినారాయణ, సీతారామ ప్రాజెక్టు ఎస్ఇ శ్రీనివాస్‌రెడ్డి, ఇ.ఇ.లు కె. సురేష్ కుమార్, కె. శ్రీనివాసచారి, డి.ఇ.లు చంద్రశే ఖర్, మోతీలాల్, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఏసిపి బొజ్జా రామానుజం, సిఐలు జె. మోహన్ బాబు, సిహెచ్. హనోక్ మరియు ఏఇలు నర్సింహారావు, గఫార్, 9,10, 11, 12, కాంట్రాక్టు ఏజెన్సీ ఎండిలు కేశవ రాజు, హెచ్ఇఎస్ కంపెనీ ఎండి. కేశవరాజు, ప్రసాద్ అండ్ కంపెనీ ఎండి కృష్ణం రాజు,కావేరి కంపెనీ ఎండి. సుమన్‌రావు, బివిఎస్ఆర్. కంపెనీ ఎండి. ఆదినారాయణతో పాటు కాంగ్రెస్ ప్రము ఖులు బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసరావు, చల్లగుళ్ల నర్సింహారావు తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ప్రభుత్వ స్థలాల రక్షణ దిశగా పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

ఉప నగర ప్రణాళిక అధికారి, సహాయ సంచాలకులు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ , నీటిపారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్, జిల్లా రిజిస్ట్రర్ సభ్యులుగా టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా నగరంలో క్షేత్ర పరిధిలో క్రీయాశీలకంగా ప్రభుత్వ స్ధలాల పరిరక్షణకు 4భూ రక్షణా బృందాలను రెవిన్యూ, పోలీస్, నీటిపారుదల, మున్సిపల్ శాఖ అధికారులతో ఏర్పాటు చేశామన్నారు. భూరక్షణ బృందాలు ప్రభుత్వ విలువైన భూములను గుర్తించి రెగ్యులర్‌గా ఆయా చూములను తనిఖీ చేస్తూ , వాటి రక్షణ, ఆక్రమణలు కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ స్ధలాలకు పెన్సింగ్, సీసీటీవీ కెమెరాలు, ప్రభుత్వ స్ధలాలు సూచిస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రజావసరాలకు ప్లాంటేషన్, పార్కులు, ఆట మైధానాలు, పార్కింగ్ తదితరాలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ స్ధలాలపై అనుమతి లేని కట్టడాలను గుర్తించి తొలగింపు చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. అక్రమ ఇంటి నెంబర్లు కేటాయింపు రద్దుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిషేధిత స్ధలాలు, మోసపూరిత రిజిస్ట్రేషన్‌లు రద్దు చేయాలన్నారు. అక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టాలన్నారు. నగర పరిధి సుమారు 95చదరపు కిలో మీటర్లు ఉన్నట్లు ఏర్పాటు చేసిన 4బృందాలకు ప్రదేశాల కేటాయింపు చేసి వారికి రక్షణ బాధ్యతలు అప్పగించాలన్నారు. ప్రభుత్వం అభ్యంతరం లేని ప్రభుత్వ స్ధలాలు 2, జూన్ 2020కు పూర్వం నుండి నివాసమున్న పేదలకు 125గజాల లోపు ఉచితంగా రిజిస్ట్రేషన్‌కు జీవో 58ద్వారా, 125గజాలకు పైగా ఉన్న వాటికి కనీస మార్కెట్ రేటుకు హక్కుదార్లుగా జీవో 59ద్వారా అవకాశం కల్పించిందన్నారు. ఇందులో భాగంగా జీవో 58క్రింద నగర పరిధిలో 6288ధరఖాస్తులు రాగా, 1056దరఖాస్తులు ఆమోదించినట్లు జీవో 59క్రింద 367దరఖాస్తులు రాగా, 67 ధరఖాస్తులు ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఏలాంటి కట్టడాలు లేకున్నా ఖాళీ ప్రభుత్వ స్ధలాలను జీవో 58,59ల క్రింద క్రమబద్ధీకరణకు వచ్చిన ధరఖ్నాస్తులన్నింటిని అధికారులు క్షేత్ర పరిశీలన అనంతరం తిరస్కరించడం జరిగిందన్నారు. ప్రభుత్వ అక్రమణలో ఉన్న ప్రభుత్వ స్ధలాలను అర్హులకు అందజేసి ఇక ముందు ప్రభుత్వ స్ధలాల ఆక్రమణ జరగకుండా ఉండాలనే సదుద్దేశ్యంతో జీవో 58,59లను అమలు చేసిందన్నారు. ఇట్టి జీవోల ద్వారా సమర్పించిన ధరఖాస్తుల్లో తిరస్కరణకు గురైన ధరఖాస్తులకు సంబందించిన ఖాళీ స్ధలాలను ఇక ముందు ఆక్రమణలు కాకుండా స్వాదీనం చేసుకొని పెన్సింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు చేసి రెగ్యులర్‌గా అదికారులు తనిఖీలు చేయాలన్నారు. నీటిపారుదల శాఖాధికారులు వారి ఆధీనంలోని భూముల డేటాబేస్‌ను అందించాలని ఎక్కడైనా అన్యాక్రాంతం అయితే వెంటనే పోలీసు వారితో పాటు రెవిన్యూ, మున్సిపల్ అదికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ స్ధలాల్లో ఆక్రమణలు చేస్తే భవిష్యత్తులో క్రమబద్ధీకరణ చేస్తారనే భావనతో కొందరు అమాయకులను ఉసిగొల్పి ఆక్రమణలు చేయిస్తారని, ఇట్టి వారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, బైండోవర్ చేయాలని, ఒకటికి పలు మార్లు చేసిన వారిపై షీట్ ఓపెన్ చేసి కఠిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఆక్రమణలపై ఫిర్యాదుకు జిల్లా కంట్రోల్ రూమ్ నెం. 1077, 9063211298కు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. సంబందిత శాఖలన్నీ టీమ్ స్పీరిట్‌తో కలిసికట్టుగా పనిచేయాలని, సమన్వయంతో ప్రభుత్వ స్ధలాల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. రెవిన్యూ శాఖ మంత్రి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నందున ప్రభుత్వం ప్రభుత్వ స్ధలాల రక్షణ దిశగా చర్యలకు ఆదేశించినందున, జిల్లాలో సమిష్టిగా పనిచేసి, ప్రభుత్వ స్ధలాల పరిరక్షణకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురబి, అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్, ఖమ్మం ఆర్డీవో జి గణేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్‌గోపాల్, రెవిన్యూ, పోలీసు, నగరపాలక, ఇరిగేషన్ శాఖల అదికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం డిసిసిబి ఛైర్మన్ "కూరాకుల"పై అవిశ్వాసం

(మొదటి పేజీ తరువాయి..)

గురువారం సొసైటీ కి చెందిన మొత్తం 13 మంది డైరెక్టర్లలలో 11 మంది సమావేశమై ఛైర్మన్‌ను అధ్యక్ష పదవినుంచి పదవీచ్యుతుడిని చేయాలని నిర్ణయం తీసుకొని ఖమ్మంలోని జిల్లా సహకారశాఖ కో ఆపరేటివ్ అధికారిణి బి. విజయకుమారిని ఆశ్రయించి సంతకాలతో కూడిన లిఖిత పూర్వకంగా వినతి పత్రాన్ని సమర్పించారు. సంఘంలో డైరెక్టర్లుగా కొనసాగుతున్న 11 మందిలో వైస్ ఛైర్మన్ రావెళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డైరెక్టర్లతో కూడిన ప్రతినిధి బృందం ఛైర్మన్ నాగభూషయ్యపై అవిశ్వాసం పెట్టాలని నిశ్చయించుకొని అవిశ్వాస నోటీస్ జారీచేయాలని డిసివోను కోరారు. సహకార సంఘం రిజిష్టర్ నెంబర్ 2469టిఇ పురస్కరించుకొని పాలకవర్గ సభ్యులు సదరు నాగభూషయ్యపై నమ్మకం, విశ్వాసం కోల్పోయిన తరుణంలో వి. వెంకటాయపాలెం సొసైటీ ఛైర్మన్ పదవినుంచి తక్షణమే తొలగిస్తు నిర్ణయం తీసుకోవాలని రిజిష్టార్, జిల్లా సహకార అధికారిణిని కోరారు. నాగభూషయ్య సొసైటీ ఛైర్మన్‌గా ఎన్నికైన నాటినుండి రైతులకు, డైరెక్టర్లకు అందుబాటులో ఉండటంలేదని భావిస్తూ తదనుగుణంగా ఆమోదయోగ్యుడు కాదని అతనిని పాలకవర్గం నుంచి తొలగించాలని డిసివోకి సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 16,2020 తేదీన వి.వెంకటాయపాలెం సంఘ కార్యాలయంలో తెలంగాణ సహకార చట్టం 1964లోని రూల్ 22 కింద జారీచేయబడిన నోటీస్ ప్రకారం అప్పట్లో ఈ సంఘం నుండి నాగభూషయ్య ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. సంఘ కార్యకలాపాల గురించి రైతులు, డైరెక్టర్ల పట్ల విశ్వాసం సన్నగిల్లడంతో నాగభూషయ్యను అధ్యక్ష పీఠం నుంచి తొలగించడానికి త్వరలోనే తేదీ నిర్ణయించి పాలకమండలి సభ్యులతో సమావేశం ఏర్పాటుచేసి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి వెసులుబాటు కల్పించాలన్నారు. జిల్లా సహకారశాఖ అధికారిణిని కలిసిన వారిలో డైరెక్టర్లు చంద్ర మురళికృష్ణ, రావూరి సైదుబాబు, తేజావత్ బావ్‌సింగ్, బానోత్ రామారావు, గొడ్ల సుగుణ, గోపగాని ముత్తలింగం, జోగు అనిత, బానోతే వెంకన్న, గుండె ఆదినారాయణ, మొర్రిమేకల నాగేశ్వరరావు వున్నారు. ఇదిలావుండగా సహకారశాఖ చట్ట ప్రకారం పదిహేను రోజులలో డైరెక్టర్లందరికి నోటీసులు అందచేసి సమావేశం నిర్వహిస్తామని డిసివో విజయకుమారి ప్రభాతవార్తకు తెలిపారు.

**- కోర్టును ఆశ్రయించే యోచనలో కూరాకుల**

జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ పదవిని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికైన సహకార సంఘాల అధ్యక్షులు సమావేశమై మెజారిటీ సభ్యుల ఆమోదంతో ముందుగా డైరెక్టర్లను ఎన్నుకుంటారు. ప్రతి సంఘం నుండి ఎన్నికైన సంఘ అధ్యక్షులతో జిల్లా సహకార కో ఆపరేటివ్ అధికారి సమావేశం నిర్వహించి తొలుత డైరెక్టర్లను ఎన్నుకోవడం ఆనవాయితీగా వస్తుంది. సహకార శాఖ బైలా ప్రకారం ఎన్నికైన డైరెక్టర్ల జాబితాను రాష్ట్ర సహకార రిజిష్టార్లకు నివేదిస్తారు. ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందచేసిన తదుపరి సీల్డ్ కవర్లో పంపిన డైరెక్టర్ల జాబితాలోని పేర్లలో ఒక డైరెక్టర్‌ను ఛైర్మన్‌గా ఎంపిక చేసి నిర్ణయం తీసుకుంటారు. అదేకోవకు చెందిన ఖమ్మం డిసిసిబి ఛైర్మన్ ఎన్నిక పేరును కూడా సీల్డ్ కవరు ద్వారానే కూరాకుల నాగభూషణంను వరించింది. ఈ నెల 10వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాల అవిశ్వాస తీర్మానాలతో సహా అన్ని కార్యకలాపాల నియంత్రణపై చట్టబద్ధత నిర్ణయాధికారాలు అప్పగిస్తు జారీచేసిన 24గంటలు గడవకముందే ఖమ్మం డిసిసిబి (వివిపాలెం సొసైటీ) పై అవిశ్వాసం పెట్టడం రాజకీయ పరిణామాలు చకాచక జరిగిపోయాయి. ప్రభుత్వ తాజా నిర్ణయం వల్ల అవిశ్వాస నోటీసులు జారీ కానున్న తరుణంలో ఖమ్మం బ్యాంకు ఛైర్మన్ పదవిపై కాంగ్రెస్ కన్ను పడింది. కేవలం ప్రస్తుత పాలకమండలి పదవీకాలం ఏడాది పైచిలుకు మాత్రమే వుంది. ఇలాంటి తరుణంలో డిసిసిబి ఛైర్మన్‌ను మెజారిటీ డైరెక్టర్లతో కలిసి అవిశ్వాసం పెట్టాలని పావులుకదుపుతున్న నేపథ్యంలో ముందుగా పసికట్టిన సొసైటీ డైరెక్టర్లు దీన్ని గమనించి రంగ ప్రవేశం చేశారు. తొలుత సొసైటీ ఛైర్మన్ పదవి కోల్పోతే డిసిసిబి ఛైర్మన్ పదవికి గండం ఏర్పడనుంది.దీంతో ముందంజలో సొసైటీ డెరెక్టర్లు కీలక నిర్ణయం తీసుకొని డిసివోకి అవిశ్వాస నోటీస్‌పై సంతకాలు చేసి సమర్పించిన డైరెక్టర్లకు 15 రోజుల వ్యవధిలో నోటీసులు జారీ చేయనున్న విషయం తెలిసిందే తనకు నోటీసు అందిన తరువాత ఛైర్మన్ నాగభూషయ్య కోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తుంది. గురువారం రోజంతా తనకు అందుబాటులో ఉన్న న్యాయవాదులతో సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది. ఏదిఏమైనా నోటీసులు అందుకోవడానికి నాగభూషయ్య ఎదురుచూస్తున్నారు.

**- సొసైటీ ఛైర్మన్ రేసులో రావూరి**

రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం సొసైటీ ఛైర్మన్ రేసులో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఖమ్మం 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ భర్త రావూరి సైదుబాబు పేరు ప్రముఖంగా వినిపిస్తుంది ఈ సంఘంనుండి అల్లీపురం డైరెక్టర్‌గా ఎన్నికైన రావూరి డైరెక్టర్లతో ఇప్పటి నుండే సమాలోచనలు కసరత్తు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. గురువారం ప్రస్తుత ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్యను తొలగించాలని ఖమ్మంలోని సహకార అధికారిని కలిసి నోటీసులు అందించిన నేపథ్యలో అప్పుడే తెరమీదకి సైదుబాబు పేరు వినిపిస్తుంది మొత్తం 13మంది డైరెక్టర్లలలో 11మంది డైరెక్టర్లు తిరుగుబాటు చేసిన తరుణంలో నూతన అధ్యక్షుడిగా సైదుబాబును ఎన్నుకుంటారని తెలుస్తుంది, రాజకీయాలలో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేని పరిస్థితులలో ఒకవేళ కూరాకులకు పదవీగండం ఏర్పడితే ఉపాధ్యక్షుడిగా వున్న రావెళ్ళ శ్రీనివాసరావుకు ఇంచార్జ బాధ్యతలు అప్పగిస్తారా లేనిఎడల కొత్త అధ్యక్షుడి ఎన్నికకు మార్గం సులువవుతుందా అన్న దోరణిలో అధికారులు నిర్ణయించాల్సివుంది. మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో గురువారం జరిగిన నాటకీయ పరిణామాలను బట్టి చూస్తే నోటీసులు జారీ చేసిన 15 రోజుల వ్యవధి గడువు విదించినప్పటికీ తుది నిర్ణయం తీసుకోవాల్సివుంది. రాజకీయఅనుభవం వున్న శ్రీనివాసరావు గతంలో వివి పాలెం సొసైటీ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. ఈ కోణంలో సైదుబాబును పరిగణలోకి తీసుకొని రెండు దఫాలుగా డైరెక్టర్‌గా సంఘంలో అపార అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని కొత్తగా ఛైర్మన్ పదవి కోసం ఉవ్విళ్ళూరుతున్నట్లు సమాచారం. ఇదిలావుండగా జిల్లా సహకారశాఖ అధికారిణికి తిరుగుబాటు చేసిన 11మంది డైరెక్టర్లను రహస్య ప్రదేశానికి తరలించి శిబిరం ఏర్పాటుచేశారు. ఈ 15రోజుల పాటు వీరందరిని శిబిరంనుండి బయటకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలతో కట్టుదిట్టం చేశారు.

# నిషేధిత గంజాయి పట్టివేత

**భద్రాచలం క్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్ట ణంలోని అక్రమంగా రవాణా చేస్తున్న 15 కేజీల గంజాయిని గురువారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. వివరాలలోకి వెళితే నమ్మదగిన సమాచారం మేరకు పట్టణంలోని కూనవరం రోడ్డులో గల ఆర్టీవో కార్యాలయం ఎదురుగా ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేపట్టగా ఇద్దరు వ్యక్తులు వేరు వేరు ద్విచక్రవాహనాలల్లో వస్తుండగా వారిని ఆపి తనిఖీ చేయగా నిషేధిత గంజాయి బయట పడిందని, వెంటనే ద్విచక్రవాహన దారులను అదుపులోకి తీసుకుని విచారించగా ఒడిస్సా రాష్ట్రం మంగళగిరి జిల్లాకు చెందిన టాన్‌కొందర్ ఖిల, పటి ఖిల లుగా గుర్తించడం జరిగిందని అన్నారు.

వీరి వద్ద నుండి 15 కిలోల గంజాయిని, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని, గంజాయి విలువ రూ.15వేలు ఉంటుందని వెల్లడించారు.

ఈ తనిఖీల్లో సీఐ రహిము న్నీసాబేగం, సిబ్బంది బాబు, లలిత, నరేంద్ర, నీలవేణి పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓటన్న 217వ జయంతి వేడుకలు

**ఖమ్మం,జనవరి 11, ప్రభాతవార్త :**

రేనాటి వీరుడు స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓటన్న 217వ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించాలనే ప్రబుత్వ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా నూతన కలెక్టరేటు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం వడ్డె ఓటన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి బి జ్యోతి తెలిపారు. ఈసందర్భంగా జిల్లా అద్యక్షులు బత్తుల వీరబాబు, కార్యదర్శి కుంచపు వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు రేరంగుల బ్రహ్మాం, పల్లెపు సోమరాజులు మాట్లాడుతూ.... వడ్డెరలకి చరిత్రలో చముచిత స్దానం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమలో జిల్లా అధ్యక్షులు బత్తుల వీరబాబు, జిల్లా కార్యదర్శి కుంచపు వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు దేరంగుల బ్రహ్మాం,వల్లెపు పాల్గొన్నారు.

# వికసిత భారత్ కార్యక్రమానికి స్పందించని అధికారులు...!

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామాల ప్రాంత ప్రజలకు అవగాహన



*కొణిజర్ల,జనవరి11,ప్రభాతవార్త:*

కొణిజర్ల మండల పరిధిలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు సూచించి ప్రచార వాహనం ప్రతి గ్రామానికి పంపిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం తనికెళ్ల గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తుప్పతి మల్లికార్జున్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ కేంద్రం నుంచి పంపించినటువంటి ప్రచార వాహనాన్ని దగ్గరుండి పంచాయతీ కార్యదర్శులు చూసుకోవాల్సి ఉండగా, పంచాయతీ కార్యదర్శులు ఎలాంటి సంబంధం లేదంటూ చేతులెత్తేస్తున్నారని అన్నారు. ఇది ఏంటి అని ప్రశ్నిస్తే ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్ చేస్తున్నామంటూ సాకుగా చెబుతున్నారని, కనీసం వచ్చిన అధికారులు కూర్చోవడానికి కుర్చీలు కూడా సమకూర్చకుండా పూర్తిగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని కొందరు ప్రభుత్వ అధికారులు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమం గురించి తమకేమి తెలియదు పలుమార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమం సంబంధించి వచ్చిన కోఆర్డినేటర్స్ అధికారులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి పథకాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాజశేఖర్‌రెడ్డి, పెద్దగోపతి పిహెచ్‌సి డాక్టర్ జాన్సన్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఐకెపి సెంటర్ సిసి సునీత, ప్రియ, ఏవో శ్రీనివాసరావు, బిజెపి కార్యకర్తలు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు కవిడ రాంబాబు, మండల ఎస్టీ సెల్ ధర్మసోత్ వెంకన్న, మండల ఓబిసి అధ్యక్షులు గంజినబోయిన రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల ఇరుముడి



*వైరా,జనవరి11,ప్రభాతవార్త:*

వైరా మండల పరిధిలోని తాటిపూడి గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కాటమరాజు గ్రామంలోని మాల ధరించిన స్వాములతో పాటు మండల పరిధిలోని చుట్టుప్రక్కల గ్రామాల స్వాములకు గత 18 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ఇరుముడి కార్యక్రమం రోజు స్వాములకు, పండ్లు, ధనం కానుకగా సమర్పిస్తున్నారు. దీంతో పాటుగా ఇరుముడి కార్యక్రమం అనంతరం స్వాములు గ్రామం నుండి ఊరేగింపుగా శబరిమల వెళుతున్న స్వాములపై క్వింటా పూలతో పూలవర్షం కురిపించిన అల్లిక కాటమరాజు, ప్రతి సంవత్సరం స్వాములకు నాకు తోచిన వంతు కానుకలు సమర్పించడం చాలా సంతోషంగా ఉందని, ఆ స్వామి దయ, స్వాముల ఆశీర్వాదాలతో ప్రజలందరూ ఆరోగ్యంగా పాడి పంటలతో సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నానని, దేవుని దయ, మూడు గ్రామాల ప్రజల దయ ఉన్నంతకాలం ప్రజాసేవలో ఉంటానని అన్నారు.

## పెద్దగోపతి గ్రామ కాంగ్రేస్ పార్టీ నుండి ఇద్దరిని సస్పెండ్ చేసిన మండల కాంగ్రేస్ కమిటీ...!

*కొణిజర్ల,జనవరి11,ప్రభాతవార్త:*

మండల పరిధిలో పెద్దగోపతి గ్రామానికి చెందిన కాంగ్రేస్ కార్యకర్తలైన దొడ్డా బాబురావు, ఊటుకూరు రంజిత్‌లను కాంగ్రేస్ పార్టీ అనుమతి లేకఉండా పలు నిర్ణయాలు తీసుకున్నందుకు గల కారణాలతో పెద్దగోపతి కాంగ్రేస్ కమిటీ , మండల కాంగ్రేస్ కమిటీల నిర్ణయం మేరకు వారిని సస్పెండ్ చేసినట్లు కొణిజర్ల మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ విషయమై కాంగ్రేస్ పార్టీలో పలువురు నాయకులు, మద్య అంతర్గత విబేధాలతోనే ఇటువంటి నిర్ణయం తీసుకొని ఉంటారని అభిప్రాయపడుతున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసిన సంఘటన గురువారం సాయంత్రం మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం సమీపంలో చోటుచేసుకుంది. ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామశివారులో పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుండి రూ.4వేలు, నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడి సమయంలో పేకాట ఆడుతున్న వారిలో కొందరు పరారు కావడంతో వారిని పట్టుకుని కేసు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు. ఈ దాడిలో ఎస్సై నాగభిక్షం, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# జ్యోతి దర్శనానికి తరలిన అయ్యప్ప స్వాములు





*కొణిజర్ల,జనవరి11,ప్రభాతవార్త:*

మండల పరిధిలో పల్లిపాడు గ్రామంలో పిచ్చయ్య గురుస్వామి సతీష్ గురుస్వామిల ఆధ్వరనయంలో అయ్యప్ప మాల ధరించిన పలువురు అయ్యప్ప స్వాములందరూ 45 రోజుల అయ్యప్ప స్వామి దీక్ష పూర్తి చేసుకొని గురువారం పల్లిపాడు శ్రీస్వయంభు శంభు లింగేశ్వరస్వామి ఆలయంలో ఇరుమడి కట్టుకొని జ్యోతి దర్శనానికి శబరిమలై యాత్రకి బయల్దేరారు. పిచ్చయ్య గురుస్వామి 18వ సారి మాల ధరించిన సందర్భంగా ఈసారి మేళతాళాలతో ఊరేగింపు శివాలయం నుంచి వైరా అయ్యప్ప స్వామి దేవాలయం వరకు పాదయాత్రగా వెళ్లి అక్కడ నుంచి అయ్యప్ప స్వాములు అందరూ శబరిమలై బయల్దేరారు. ఈ కార్యనరకమానికి వివిధ గ్రామాల నుండి పలువురు భక్తులు, పాల్గొన్నారు.

## సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేట్ ప్రెసిడెంట్‌గా చర్ల శ్రీనివాసరావు



*కల్లూరు, జనవరి 11, ప్రభాతవార్త*

కాంట్రిబ్యూషన్ పెన్షన్ ఉద్యోగుల ఖమ్మం జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా చర్ల శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. గతంలో వీఆర్వో ఖమ్మం జిల్లా అసోసియేషన్‌లో కీలక పాత్ర పోషించిన అనుభవం ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రిబ్యూషన్ పెన్షన్ ఉద్యోగుల తరఫున పోరాటం చేస్తానని, సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సిపిఎస్ రాష్ట్ర కమిటికి కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రగతిలో ముగ్గుల పోటీలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గురువారం ప్రగతి పాఠశాల లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా ముగ్గులు వేసి రంగులు దిద్దారు. పాఠశాల కరస్పాండెంట్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. బహుమతులు రిపబ్లిక్ డే

# నేరాలు-దారుణాలు

## వాహన ప్రమాదంలో సీఆర్పీకి గాయాలు



*కారేపల్లి,జనవరి 11, ప్రభాతవార్త :*

ద్విచక్ర వాహన ప్రమాదంలో కారేపల్లి మండల విద్యా వనరుల కేంద్రంలో సీఆరీపగా పనిచేస్తున్న కల్తీ ప్రమీలకు గాయాలైన సంఘటన గురువారం మండల కేంద్రమైన కారేపల్లిలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... కారేపల్లిలోని విద్యా వనరుల కేంద్రంలో సీఆర్పీగా పనిచేస్తున్న కల్తీ ప్రమీల గురువారం సాయంత్రం విధులు నిర్వహించుకొని ఇంటికి బయలుదేరింది. ఈ క్రమంలో కార్యాలయ సమీపంలో కారేపల్లి ప్రధాన రహదారిపై వెనుక నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం బలంగా డీకొట్టడంతో ప్రమీలకి తీవ్ర గాయాలైయ్యాయి. గమనించిన స్థానికులు హుటాహుటిన కారేపల్లి ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వెళ్లి ప్రథమ చికిత్స అందించారు. సమాచారం తెలుసుకున్న మండల విద్యాశాఖాధికారి జయరాజు, ప్రాధామకి ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వెళ్ళి ప్రమీలను పరామర్శించి మెరుగైన వైద్యం కోసం స్వయంగా తన వాహనంలో ఖమ్మం వైద్యశాలకు తీసుకొనివెళ్ళారు. కాగా ప్రమీలకు చెయి విరగడంతో పాటు తీవ్ర గాయాలైనట్లు సమాచారం.

## 5వ వార్డులో నేడు ముగ్గుల పోటీలు

*వైరా,జనవరి11,ప్రభాతవార్త:*



వైరా లయన్స్ కల్బ్ ఆధ్వర్యంలో 5వ వార్డులో సాయిబాబా గుడి వద్ద సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత తెలిపారు. 12వ తారీఖు శుక్రవారం రోజున మధ్యాహ్నం 2గంటలకు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. మొదటి బహుమతి రూ.2016లు, ద్వితీయ బహుమతి రూ.1516లు, తృతీయ బహుమతి రూ.1016లు, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సొలేషన్ బహుమతులు అందజేస్తామని సునీత తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచిన మహిళలు ముగ్గులు కావాల్సిన సామాగ్రి రంగులు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ముగ్గుల పోటీల్లో పాల్గొనదలచిన ఆసక్తి గల మహిళలు చరవాణికి 9908447676 చేసి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## మధు విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు



*వైరా,జనవరి11,ప్రభాతవార్త:*

స్థానిక మధు విద్యాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముగ్గుల పోటీలు విద్యార్థిని, విద్యార్థులు తల్లులు ఈ ముగ్గుల పోటీల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంక్రాంతి సంప్రదాయాలతో కూడిన చిత్రాలు బోగి మంటలు తోరణాలు హరిదాసుదారణ గంగిరెద్దులు ప్రదర్శన గాలిపటాలు ఎగరవేత ప్రదర్శన పల్లె వాతావరణ ఉట్టిపడేలా చిత్రాలతో ప్రదర్శనలు నిర్వహించారు. తదనంతరం నిర్వహించిన సభ కార్యక్రమంలో మధు విద్యాలయం సంస్థ చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు పోటీల్లో గెలిచిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసి సంక్రాంతి పండుగ యొక్క విశిష్టత బోగి మంటలు గొబ్బిళ్ళులు సంక్రాంతి కనుమ యొక్క విశిష్టత సంక్రాంతి ఆచార్య సంప్రదాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు మల్లెంపాటి ప్రసాద్, కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్, కోశాధికారి నర్మదా, కళాశాల ప్రిన్సిపాల్ రాంబాబు, సిబిఎస్ ప్రధాన ఉపాధ్యాయులు డివిఆర్.చారి, రాజేందర్‌ప్రసాద్, సౌజన్య, పాల్గొన్నారు.




# ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాం

-సారపాక వరద ముంపు బాధితులకు శాశ్వత పరిష్కారం చూపుతాం

-కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ఆరు గ్యారెంటీల అమలును 100 రోజుల్లో ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలం తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ తిరుమలాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 46 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ .. తెలంగాణ ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని, ప్రజల



సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. గోదావరి వరదల సమయంలో ముంపునకు గురయ్యే సారపాకలోని పలు కాలనీలు, మండలంలోని ముంపు గ్రామాల్లో బాధితులకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, బాధితులకు మెట్ట ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్లను కట్టించి ఇచ్చి సమస్యను పరిష్కరిస్తుందని పాయం పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు ఇకపై రూ.1,00,116లతో పాటు తులం బంగారం ఇస్తుందని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ధరఖాస్తు చేసుకున్న 15 మంది ధరఖాస్తులను తానే స్వయంగా హైద్రాబాద్‌లో అందించినట్లుగా తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ఫ్రీ బస్సు సర్వీస్‌తో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.10లక్షలు భీమా పథకాలను అమలు చేసిందని, అభయ హస్తం గ్యారెంటీలను కూడా త్వరలోనే అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందని గుర్తుచేశారు. ఇప్పటికే ప్రజాపాలనలో ధరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల ధరఖాస్తులు ఆన్‌లైన్ చేయడం జరుగుతుందని, పరిశీలన అనంతరం అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే పాయంను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్‌రామ్, డీటీ రాంనరేష్, ఏవో శంకర్, ఆర్‌ఐ నర్సింహారావు, ముత్తయ్య, సర్పంచ్‌లు, సిరిపురం స్వప్న, తాటి వీరాంజనేయులు, కొర్సా లక్ష్మి, పోతునూరి సూరమ్మ, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీ, భజన ప్రసాద్, సతీష్, బాధం రమేష్‌రెడ్డి, కైపు లక్ష్మీనారాయణరెడ్డి, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు ఆవుల నాగిరెడ్డి, ఇంగువ రమేష్, ఎర్రన్న, బర్ల నాగమణి, మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇరవెండి భూ బాధితుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం

-ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలంలోని ఇరవెండి పంచాయతీ పరిధిలో గత కొన్ని రోజులుగా గ్రామస్తులు, ఐటీసీ మధ్య జరుగుతున్న భూ వివాదంపై స్థానిక గ్రామస్తులు, బాధితులు కలిసి స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును సంప్రదించగా గురువారం బాధితులను, ఐటీసీ ప్రతినిధులను ఇరవెండి వేదికగా సమన్వయం చేస్తూ వెంటనే బాధితులకు అందజేయాల్సిన నష్టపరిహారం -ఇతరత్రా చెల్లించాలని అందుకనుగుణంగా ఐటీసీ యాజమాన్యం చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు, బాధితులంతా కలిసి ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియజేశారు. మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీ – పోతురెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కైపు శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, భజన ప్రసాద్, శేనగ కిషోర్, మండల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను మర్యాదపూర్వకంగా కలిసిన జూనియర్ కళాశాల బృందం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీసు నందు కార్యక్రమానికి హాజరైన పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వరరావును స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జీ.చిన్నా, ఏజీఎంవో సీహెచ్ నాగేశ్వరరావు, అధ్యాపకబృందం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. అనంతరం కళాశాల సమస్యలను గురించి కళాశాల ప్రిన్సిపల్‌కు వివరించారు. దానికి శాసనసభ్యులు స్పందించి కళాశాలలోని రూమ్స్, అదనపు గదులు, కళాశాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## గోపూజ పోస్టర్ ఆవిష్కరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉభయ జిల్లాల కో.ఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని దుమ్ముగూడెం మండలం సున్నంబట్టి (ప్రగళ్ళపల్లి ) గ్రామంలో వెలసి ఉన్న శ్రీఆదిశేషవతార వెంకటేశ్వరస్వామి వారి దేవాలయం నందు ఈ నెల 16వ తేదీ ఉదయం 10 గంటలకు గోపూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గోపూజా వాల్ పోస్టర్‌ను జిల్లా కో.ఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. గోపూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపన్యాసకులు రాణాప్రతాప్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి విద్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబురాలు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రాంతి విద్యాలయంలో ముందస్తు భోగి, సంక్రాంతి, బొమ్మల కొలువు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ తెలిపారు. విద్యతో పాటు మన తెలుగు వారి సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఈ వేడుకలను నిర్వహించామని అన్నారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువల దేశభక్తి మన సంస్కృతిపై కనీస పరిజ్ఞానం ఉండేలా ప్రత్యేక కార్యక్రమాలు ప్రతియేటా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో రంగవల్లులు వేసి బొమ్మల కొలువు చేసి విద్యార్థులను అలంకరించి భోగి పళ్ళు పోశారు. రంగవల్లు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అయోధ్యకు పాదయాత్రగా వెళ్తూ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఒక భక్తుడు పాదయాత్రగా అయోధ్యకు బయలుదేరి గురువారం దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న చిన్నఅరుణాచల క్షేత్రాన్ని దర్శించుకున్నాడు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి .. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి నుండి అయోధ్య రామమందిరం వరకు సంతోష్ అనే భక్తుడు గత నెల డిశంబర్ 28వ తేదీన పాదయాత్రగా బయలుదేరాడు. గురువారం దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న చిన్నఅరుణాచల క్షేత్రానికి చేరుకుని అరుణాచలేశ్వర స్వామివారిని దర్శించుకున్నాడు. పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి కావాలని, స్వామి వారిని వేడుకున్నాడు. ఈ సందర్భంగా చిన్న అరుణాచల క్షేత్ర వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆ భక్తుడికి స్వాగతం పలికి ఆలయంలో పూజలు నిర్వహించారు. జనవరి 30వ తేదీన అయోధ్య రామమందిరానికి చేరుకునే విధంగా యాత్ర కొనసాగుతుందని భక్తుడు సంతోష్ ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామికి తెలిపారు.

## వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్స్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




ఎయిడ్స్ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ సూపర్‌వైజర్ టీ.మధుబాబు, లింక్ వర్కర్ బీ.జరీనా, ప్రజలకు తెలిపారు. మండల పరిధిలోని తూరుబాక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఎయిడ్స్, క్షయ, సుఖ వ్యాధులపై గ్రామప్రజలకు బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ బీ.జరీనా మాట్లాడుతూ .. హెచ్ఐవీ అనేది అంటు వ్యాధి కాదని, ఎయిడ్స్ అనేది నాలుగు రకాలుగా సాగుతుందని, సురక్షితం కాని లైంగిక సంబంధాలు, రక్తమార్పిడి, కలుషిత సూది ఇంజక్షన్లు, హెచ్ఐవీ సోకిన తల్లి నుండి జన్మనిచ్చిన బిడ్డకు ఎయిడ్స్ సోకుతుందని, ఆమె తెలిపారు. ఏఆర్‌టీ మందులు వాడుతున్న వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం రూ.4వేల పెన్షన్ ఇస్తుందని, ఎయిడ్స్ వ్యాధి చాపకింద నీరులా విస్తరిస్తున్న కారణంగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన వారు ప్రతి ఏటా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఎయిడ్స్ పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భూక్యా చందు, ఏఎన్ఎంలు నాగమణి, పద్మ, ఆశావర్కర్ బాబులమ్మ, అంగన్‌వాడీ టీచర్‌లు విజయ నిర్మల, వనజాక్షి, పాఠశాల హెచ్ఎం జ్యోతి, పలువురు గ్రామస్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## అధిక లోడ్‌తో వెళ్తున్న జామాయిల్ ట్రాక్టర్‌ను సీజ్ చేసిన ఎంవీఐ తిరుపతి

భద్రాచలం క్రైం, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల సరిహద్దున టీఎస్03ఈఎఫ్ 7591 ట్రాక్టర్ జామాయిల్ కర్రలను పరిమితికి మించి లోడ్ చేసిన ట్రాక్టర్‌ను మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ తోట తిరుపతి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎంవీఐ తిరుపతి మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## అయోధ్య రాములవారి అక్షింతల శోభాయాత్ర



మఠంపల్లి జనవరి 11 (ప్రభాతవార్త)

మఠంపల్లి మండలకేంద్రంలో గురువారం అయోధ్య రాములవారి అక్షింతల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని వేణుగోపాలస్వామిఆలయం లో అక్షింతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గురువారం వందలాదిమంది భక్తులు, గ్రామప్రజల సమక్షంలో ఆలయంవద్ద నుండి శోభాయాత్ర ప్రారంభ

పై గ్రామంలో 4 గంటలపాటు కన్నులపండువగా కొనసాగింది. భక్తి విభావరి కార్యక్రమాలతో శోభాయాత్ర నిర్వహించారు. శు క్రవారం గ్రామంలో ప్రతి ఇంటికి అక్షి ంతలు పంపిణీ జరిగే విధంగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్య క్రమంలో గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 11 ప్రభాతవార్త

హుజూర్‌నగర్‌లోని శ్రీచైతన్య టెక్నోస్కూల్‌లో ముందస్తు సం క్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్ధినిలు పాఠశాల ఆవరణను రంగురంగుల రంగువల్లులతో అలంకరించారు. డిజిఎం సుధాకర్, ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు, ఉపాధ్యాయులు చిన్నారులకు భోగి పండ్లనుపోసి ఆశీర్వదించారు. అనంతరం సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే పాలపొంగళ్లు, భోగిమంటలు, పతంగులాట తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో అకాడమిక్ కోఆర్డినేటర్ నాగేందర్, ఇంఛార్జ్‌లు ప్రేమ్‌సాగర్, నాగకన్య, సంధ్య, ఉపాధ్యాయులు నాగమల్లీశ్వరి, సరిత, లక్ష్మి, శ్రీకళ, మమత, శ్వేత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సంక్రాంతి ముగ్గుల పోటీలు

హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 11 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మున్సిపాల్టీలోని 13వ వార్డులో ఈనెల 13న నిర్వహించే ముగ్గుల పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డిని హుజూర్‌నగర్ నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరం అనిత ప్రభాకర్‌రెడ్డి దంపతులు ఆహ్వానించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించడం మంచి కార్యక్రమమని పోటీ నిర్వహిస్తున్న దేవరం అనిత ప్రభాకర్‌రెడ్డిలను అభినందించి ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొంటారని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ తేజావత్ రాజునాయక్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## యువతి కనిపించడం లేదని ఫిర్యాదు



హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 11 (ప్రభాతవార్త)

హుజూర్‌నగర్ మండలంలోని శ్రీనివాసపురంకు చెందిన గోసుల లింగయ్య చిన్న కుమార్తె గోసుల మహాలక్ష్మి (22) ఈనెల 10న తల్లిదండ్రులు వ్యవసాయ కూలీ పనులకు వెళ్లగా ఎవరికీ చెప్పకుండా

## జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



తల్లాడ, జనవరి 11, (ప్రభాతవార్త)

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను గురువారం జాయింట్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్ పరిశీలించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించి ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులొచ్చాయి, ఎన్ని ఆన్‌లైన్ చేశారు తదితర వివరాలను తహశీల్దార్ వి. రవికుమార్, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్ లబ్ధిదారుల వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ శ్రీనివాసాచారి, ఎఎస్ఓ ఎల్. తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో గాలి పటాలు ఎగరవేసిన విద్యార్థులు



తల్లాడ, జనవరి 11, (ప్రభాతవార్త)

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని అన్నారుగూడెం విద్యార్థులు గురువారం గాలి పటాలను ఎగరవేశారు. అలాగే విద్యార్థినులు ముగ్గుల పోటీలు వేసి తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా చిన్నారుల చేత ముగ్గులు వేశారు. ఇంఛార్జి హెచ్ఎం మాధురి నరసింహారావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.

## ప్రైవేట్ జూనియర్ కాలేజీ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ జనరల్ బాడీ ఎన్నికలు





లక్ష్మీదేవిపల్లి, జనవరి 11 - (ప్రభాతవార్త):

తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (టీపీజేఎంఏ) జనరల్ బాడీ ఎన్నికలు 2024-26 గురువారం జరిగాయి.



ఉమ్మడి ఖమ్మం జిల్లా తరపున జిల్లా ప్రెసిడెంట్‌గా సీహెచ్ శేషగిరిరావు, ఎక్స్‌లెంట్ జూనియర్ కాలేజీ, ప్రధాన కార్యదర్శిగా గొల్లపూడి జగదీష్, కృష్ణవేణి జూనియర్ కాలేజీ, మెంబర్‌గా మాచవరపు కోటేశ్వరరావులు ఎన్నికయ్యారు. వీరభద్రం, వీరారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, అనీల్‌కుమార్, దుర్గాప్రసాద్, మహేంద్రరెడ్డి, సతీష్‌బాబు, నాగిరెడ్డి, చైతన్య, ఎం.రవి, బి.శంకర్‌లు వివిధ పదవులు రావడంజరిగింది. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా రాష్ట్ర టీపీజేఎంఏ ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, వీరారెడ్డిలు వ్యవహరించారు.




## ప్రారంభమైన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



ఎర్రుపాలెం,జనవరి 11, (ప్రభాతవార్త) :

మండలంలోని బంజర, కండ్రిక గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వికసిత భారత సంకల్ప యాత్రను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గత నెల 16 నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 163వాహనాలతో ఈ సంకల్ప యాత్ర ప్రారంభమైందని ఈ నెల 26వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో యాత్ర జరుగుతుందని మధిర క్లస్టర్ కో ఆర్డినేటర్ కటికల రమేష్ తెలిపారు. వివిధ శాఖల ద్వారా అమలౌతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో వివరించి, కొత్త లబ్దిదారులను ఎన్రోల్ చేయడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. రైతులకు, మహిళలకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు అనేక రకాలైన పథకాలను, సదుపాయాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని, వీటిపై అవగాహన లేక చాలా మంది లబ్దిపొందలేకపోతున్నారని అన్నారు. జమలాపురం యూనియన్ బ్యాంక్ మేనేజర్ సిద్ద శ్రీనాథ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా అణగారిన వర్గాలకు సామాజిక భద్రత కల్పించేందుకు, ఖర్చు లేకుండా లబ్దిపొందేందుకు ఎన్నో యోజన సౌకర్యాలను అందిస్తోందన్నారు. అందరూ ఈ అవకాశాలను వినియోగించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు డా॥ పుష్పలత, ఏవో విజయభాస్కర్‌రెడ్డి, ఏఈవో ప్రసన్న, హెచ్ఈవో సదాశివరావు, ఎంఎల్‌హెచ్ పి కుమారి, ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు, సీసీ లత, సర్పంచ్లు బి రంగా, బి నాగమణి, సెక్రటరీలు ఎన్ నర్సింహా, వి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష గడువు ఈ నెల 20

ఎర్రుపాలెం,జనవరి 11, (ప్రభాతవార్త) :



ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న ఎస్‌సిఎస్ టీజీసీ విద్యార్థిని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు తెలియజేయునది 2024-2025 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష వ్రాయుటకు రేపటితో అనగా ఈ నెల 20తో గడువు ముగుస్తుంది. కనుక ఆసక్తి కలిగిన విద్యార్థిని, విద్యార్థులు ఆన్‌లైన్‌లో రూ. 100లు చెల్లించి అప్లై చేసుకోవాలని ఈ పరీక్ష ఫిబ్రవరి 11న జరుగుతుందని ఈ సదవకాశాన్ని ఈ సంవత్సరం 4వ తరగతి చదువుతున్న వారు వినియోగించు కోవాలని ఎర్రుపాలెం గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం పద్మావతి తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం

ఎర్రుపాలెం,జనవరి 11, (ప్రభాతవార్త) :



గురువారం మధ్యాహ్నం 12:30గంటల కంటే ముందు ఎర్రుపాలెం మధిర మధ్యన గల మీనవోలు కట్లయిర్ బ్రిడ్జి క్రింద పిల్లర్ నెం. 3వద్ద గుర్తు తెలియని పురుషుడు వయస్సు సుమారు (70) సంవత్సరాలు గల వ్యక్తి మృతదేహం ఉంది. అతని వద్ద ఏలాంటి గుర్తింపు కార్డు, ఆధారాలు లభించలేదు. ఆ వ్యక్తి శవాన్ని గుర్తించుట కొరకు మధిర ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీ నందు భద్రపరచడమైనది. ఇట్టి కేసుని ఎం సురేష్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ ఎర్రుపాలెం దర్యాప్తు చేస్తున్నారు. పై ఫోటో గల వ్యక్తిని గుర్తించిన ఎడల ఈ క్రింది నెంబర్‌లు ఎస్‌హెచ్‌వో ఎర్రుపాలెం 8712659164, ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ నెం. 8712659165లను సంప్రదించాలన్నారు.




# రైతు మార్కెట్ స్థలానికి ధరఖాస్తు చేసుకున్న వారిపై చర్యలేవి

**- బీఎస్పీ జోనల్ ఇంచార్జి కామేష్**

కొత్తగూడెం, జనవరి 11 - (ప్రభాతవార్త):
కొత్తగూడెం పట్టణం నడిబొడ్డున ఉన్న సుమారు రూ.12 కోట్లు విలువైన ప్రభుత్వ రైతు మార్కెట్‌లోని 960 గజాల స్థలాన్ని జీవో నంబర్ 76ను అడ్డుపెట్టుకొని అక్రమంగా ధరఖాస్తు చేసుకున్న వారిపై ఇంత మేరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని బహుజన సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జి కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయమై డీఆర్వో రవీంద్రనాథ్‌కు వినతి పత్రాన్ని అందించారు. ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధి కలిసి రైతు మార్కెట్ స్థలాన్ని గాజులరాజం బస్తీలోని ప్రభుత్వ స్థలాన్ని కాజేసేందుకు 25వ వార్డు కౌన్సిలర్ షాహిరా, ఆమె భర్త యూసుఫ్, 11వ వార్డు మాజీ కౌన్సిలర్ మోరె భాస్కర్‌రావు, అతని భార్య పార్వతిల పేర్ల మీద రైతు మార్కెట్ స్థలానికి 33వ వార్డు కౌన్సిలర్ భరనత రావి రాంబాబు గాజులరాజం బస్తీలో 311 గజాల ప్రభుత్వ స్థలానికి అక్రమ పద్ధతిలో తప్పుడు ధృవపత్రాలు సృష్టించి ఇంటి పట్టాల కోసం ధరఖాస్తు చేసుకున్న వారిపై, వారికి సహకరించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ కుమార్, అల్లకొండ శరత్, జెట్టి ఆనందరావు, వంశీలు పాల్గొన్నారు.



## ఇందిరానగర్ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు

లక్ష్మీదేవిపల్లి, జనవరి 11 - (ప్రభాతవార్త):



మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. హెచ్‌ఎం మేకలజ్యోతిరాణి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో చిన్నారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్, గుండపనేని సతీష్, చాంద్‌పాషా పాల్గొన్నారు.

## ఆపరేషన్ స్మైల్‌పై పూర్తి అవగాహన కల్పించాలి

కొత్తగూడెం క్రైం, జనవరి 11 - (ప్రభాతవార్త):



బాల కార్మికులు, పిల్లల అక్రమ రవాణాను అరికట్టేందుకు చేపట్టిన ఆపరేషన్ స్మైల్ -10 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు ఎస్పీ విజయబాబు అన్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఆపరేషన్ స్మైల్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆయన విడుదల చేశారు. చైల్డ్ వెల్ఫేర్, కార్మికశాఖ, మెడికల్‌శాఖ, ఆరోగ్యశాఖ, పోలీస్‌శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టనుందని, అన్నిశాఖలు పోలీసులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షీటీమ్ ఎస్సై రమాదేవి, ఏహెచ్‌టీయూ ఎస్సై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్‌ట్యాంకులో పడి వృద్ధుడు మృతి

కొత్తగూడెం క్రైం, జనవరి 11 - (ప్రభాతవార్త):
మున్సిపాలిటీ పరిధిలోని ఛమన్‌బస్తీ ఏరియాకు చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి గండి రవిశ్రీనివాస్ తండ్రి బాలయ్య (65) వృద్ధుడు పక్షవాతంతో కొన్ని సంవత్సరాలుగా బాధపడుతున్నాడు. సరిగా నడవలేక బాధపడుతున్న మృతుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి ముందు ఉన్న వాటర్ ట్యాంకు వద్దకు నడుచుకుంటూ వెళ్లి ప్రమాదశాత్తు ట్యాంకులో జారిపడి మృతిచెందాడు. అతని భార్య గండి అరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణపుష్పార్చన

పాల్వంచ అర్బన్, జనవరి 11 - (ప్రభాతవార్త):
మండలంలోని కేశవాపురం -జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారికి ఈవో రజనికుమారి ఆదేశాల మేరకు 108 సువర్ణ పుష్పాలతో వైభవంగా సువర్ణపుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారికి హారతి, మంత్రపుష్పం నివేదన తదితర ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, ధర్మకర్తలు గంధం వెంగళరావు, సంకా వెంకటరామారావు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



## నిషేధిత చైనీస్ మంజా వాడితే కఠిన చర్యలు ఫారెస్ట్ రేంజ్ అధికారి తేజస్వి

పినపాక, జనవరి 11, (ప్రభాతవార్త



నిషేధిత చైనీస్ మంజా అమ్మినా, వినియోగించినా కఠిన చర్యలు ఉంటాయని ఏడూళ్ళ బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారి కె.తేజస్విని హెచ్చరించారు. ఇ.బయ్యారం ఫారెస్ట్ రేంజ్ సిబ్బందితో కలిసి గురువారం మండల పరిధిలోని జానంపేట, ఇ.బయ్యారం గ్రామాల్లో కిరాణం, ఫ్యాన్సీ దుకాణాల్లో ఆకస్మికంగా దాడులు చేసి చైనీస్ మంజా నిల్వలపై ఆరా తీశారు. అనంతరం ఫారెస్ట్ రేంజ్ అధికారిణి తేజశ్రీ మాట్లాడుతూ చైనీస్ మంజా అమ్మకాలు జరపడం, వినియోగించడం నిషేధితం అన్నారు. ఎవరైనా చైనీస్ మంజా అమ్మకాలు జరిపినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఏడేండ్ల జైలుశిక్ష ఉంటుందని హెచ్చరించారు. చైనీస్ మంజా కారణంగా ఒకవ్యక్తి మెడకు చుట్టుకుని చనిపోయిన దుర్ఘటన గురించి ఎఫ్ఆర్ఓ ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతి గుర్తించుకోవాల్సిన ఆదర్శనేత శాస్త్రీజీ : కొత్వాల

పాల్వంచ, జనవరి 11 - (ప్రభాతవార్త):



భారతజాతి ఎల్లప్పుడు గుర్తించుకోవాల్సిన నేత శాస్త్రీజి అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత మాజీ ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రీ వర్ధంతి సందర్భంగా పాల్వంచ శాస్త్రీరోడ్‌లోని శాస్త్రీ విగ్రహానికి కొత్వాల పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, పెండ్యాల కృష్ణమూర్తి, రామానుజాచార్యులు, లింగా రమేష్, మధుబాబు, పోతా శ్రీనివాసరావు, చారుగుండ్ల వెంకటేశ్వర్లు, సముద్రాల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో సంక్రాంతి సంబురాలు

పాల్వంచ, జనవరి 11 - (ప్రభాతవార్త):



పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాలలో సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సంప్రదాయ వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. చాలా మంది విద్యార్థులు హరిదాసులుగా అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పండుగ విశిష్టతను ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ వివరించి రంగోలి పోటీలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు, ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, పీపీటీ ఇంచార్జి శిరీష పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌ను సందర్శించిన డైరెక్టర్ థర్మల్

పాల్వంచ, జనవరి 11 - (ప్రభాతవార్త):



పాల్వంచలోని కేటీపీఎస్ 5,6,7 దశల కర్మాగారాలను టీఎస్‌జెన్కో డైరెక్టర్ థర్మల్ బి.లక్ష్మయ్య గురువారం సందర్శించారు. కర్మాగారాల్లోని వివిధ విభాగాలను బాయిలర్, మైల్స్, కోల్ ప్లాంట్ ట్రిప్లర్ ఏరియా, యూసీబీలను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్లు ఎం.ప్రభాకర్‌రావు, పి.వెంకటేశ్వరరావు, ఎస్ఈలు వి.వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, జీవీ ధర్మారావు, పి.కృష్ణ, మోక్షవీర్, డీవైసీసీపీ రామారావు, ఎస్‌పీఎఫ్ ఆర్ఐ రత్నారావు, వివిధ విభాగాలకు సంబంధించిన డీఈలు, ఏడీఈలు, ఏఈలు పాల్గొన్నారు.



# మానవ అక్రమ రవాణా నిరోధించాలి : సీడీపీవో




ములకలపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త) : మానవ అక్రమ రవాణాను నిరోధించాలని, ఇది అందరి బాధ్యత అని ఐసీడీఎస్ సీడీపీవో జ్యోతి అన్నారు. గురువారం ప్రజ్వల సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై మండల పరిధిలోని జగన్నాధపురం రైతువేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లకు మానవ అక్రమ రవాణా, దీనికి సంబంధించి తీసుకునే జాగ్రత్తలపై శిక్షణ నిర్వహించారు. సీడీపీవో జ్యోతి సంస్థ ప్రతినిధి ప్రమీలతో కలిసి మాట్లాడారు. అక్రమ రవాణా ప్రపంచంలోనే పెద్దనేరమని, ప్రతిరోజూ ఎంతోమంది మహిళలు, చిన్నారులు అక్రమ రవాణాకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటికాలంలో యువత మొబైల్, ఇంటర్నెట్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్‌కు గురవుతున్నారని, అనుమానాస్పద వ్యక్తుల నుంచి మెస్సేజ్, కాల్స్ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండి 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలన్నారు. గ్రామస్థాయిలో మహిళలకు అక్రమ రవాణాపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ శ్రావ్య శృతి, అసిస్టెంట్ కోఆర్డినేటర్లు శివ, అనిల్, సూపర్‌వైజర్లు అరుణ, గంగాజలం, మేరి మిరియం, హైమావతి, మాధవీలత, నాగమణి, విజయ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.




## విద్యానగర్‌కాలనీలో అయోధ్య అక్షితలు పంపిణీ

చుంచుపల్లి, జనవరి 11 - (ప్రభాతవార్త):



అయోధ్య రామాలయంలో రాములవారి విగ్రహం ప్రతిష్ట సందర్భంగా మండలంలోని విద్యానగర్‌కాలనీ పంచాయతీలో అయోధ్య అక్షితలు పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం ఇంటింటికి వెళ్తూ మేళతాళాలతో ఈ అక్షితలు పంపిణీ చేశారు. కో ఆప్షన్ మెంబర్ వాడపల్లి జకరయ్య, వార్డు మెంబర్లు పూర్ణ, పితాని రమణ, యూత్ మెంబర్లు దుంపల ఓంప్రకాష్, అనీల్ కిరణ్, దుంపల అమర్‌నాథ్, నవీన్, రమా, నాగ, జ్యోతి, కాలనీ యువకులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని వినతి

జూలూరుపాడు, జనవరి 11 - (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్రసాధన కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొన్న నాయకులకు పెన్షన్, ఇళ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని కోరుతూ ఉద్యమకారులు తహసీల్దార్ శారదకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, ప్రజాపంథా పార్టీ డివిజన్ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు, దాసరి నాగయ్య, బానోత్ ధర్మ, వల్లోజి రమేష్‌లు పాల్గొన్నారు.

## వంకాయలపాటి శ్రీనివాసరావు ప్రథమవర్ధంతి సభ

చండ్రుగొండ, జనవరి 11 - (ప్రభాతవార్త):



వంకాయలపాటి శ్రీనివాసరావు ప్రథమవర్ధంతి సభ ఆయన స్థూపం వద్ద జరిగింది. జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. మండలంలో పోడు భూముల పోరాటంతో హక్కు పత్రాలు వచ్చాయన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు, ఉద్యమాలు సాగించాలని పిలుపునిచ్చారు. రామదుగు రామాచారి, కంభంపాటి కాంతారావు, చల్లపల్లి రాజా, నాగులమీరా పాల్గొన్నారు.

## శిశుమందిర్‌లో ముగ్గుల పోటీలు

ములకలపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త) :



లయన్స్‌క్లబ్ ఆఫ్ పాల్వంచ కిన్నెరసాని ఆధ్వర్యంలో ములకలపల్లి శిశు మందిర్‌లో గురువారం సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు, చిన్నారులు తమ అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. క్లబ్ అధ్యక్షుడు కేదారేశ్వరరావు, కార్యదర్శి రేపాక ప్రసాదరావు, శిశుమందిర్ పాఠశాల హెచ్ఎం కుంజా జగన్, ఉపాధ్యాయులు, మహిళలు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## టీఎన్‌జీవో టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

కొత్తగూడెం, జనవరి 11 - (ప్రభాతవార్త):



టీఎన్‌జీవో నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ ప్రియాంక చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అమరనేని రామారావు, కార్యవర్గ సభ్యులు రమేష్, సోమయ్య, ఉషారాణి, తాలూకా అధ్యక్షుడు విజయలక్ష్మీ, జానిమియా, ప్రకాష్, అప్పారావు, వెంకట కిరణ్, ప్రతీక్ కుమార్, శ్రీనివాసరావు, నాగపావని, రాజ్యలక్ష్మీ, దుర్గాప్రసాద్, పార్వతి, నాగమణి సాయి, వివేక్, నాగశ్రీ; సందీప్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైకు ఎంపీటీసీల బృందం సన్మానం

ములకలపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త) :



ములకలపల్లి నూతన ఎస్సై రాజమౌళిని మండలంలోని ఎంపీటీసీల బృందం గురువారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఎంపీటీసీలు ఎస్సై రాజమౌళికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఎస్సైను సన్మానించిన వారిలో ఎంపీపీ మట్ల నాగమణి, వైస్ ఎంపీపీ కొదుమూరి పుల్లారావు, కోఆప్షన్ సభ్యులు షేక్ జబ్బార్, ఎంపీటీసీలు శెనగపాటి మెహరామణి, మడకం విజయ, సున్నం సునీత, కొర్రి భద్రం, తాటి తులసి, నూపా సరోజినిలు ఉన్నారు.

## త్రివేణిలో ఘనంగా సంక్రాంతి సంబురాలు

లక్ష్మీదేవిపల్లి, జనవరి 11 - (ప్రభాతవార్త):



మండలంలోని త్రివేణి పాఠశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. చిన్నారుల సంప్రదాయ వేషధారణలను అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గొల్లపడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్‌లు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ మిడ్డేమిల్ వర్కర్స్ డైరీ ఆవిష్కరణ

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 11 - (ప్రభాతవార్త):



తెలంగాణ మధ్యాహ్నం భోజన కార్మికుల నూతన సంవత్సర 2024 డైరీని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ..నూతన ఏడాది మొత్తం వంట కార్మికులు సంతోషంగా ఉండాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నరాటి ప్రసాద్, రిటైర్డ్ హౌసింగ్ ఏఈ కొండం వెంకన్న, జిల్లా కార్యదర్శి విజయలక్ష్మీ, ప్రభావతి, మంగ, లక్ష్మీ పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా రామిశెట్టి రాంబాబు

జూలూరుపాడు, జనవరి 11 - (ప్రభాతవార్త):

మున్నూరు కాపు సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా రామిశెట్టి రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా మల్లెల నాగేశ్వరరావు, కోశాధికారిగా రామిశెట్టి నాగేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్ హాల్‌లో మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. గౌరవ అధ్యక్షుడు ముత్తినేని రామయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక ఏకగ్రీవమైంది. వీరితో పాటు గౌరవ అధ్యక్షుడిగా ముత్తినేని రామయ్య, బాపట్ల మురళి, రోకటి సురేష్, గోపు రామకృష్ణ, తాటికొండ వెంకటరాం ప్రసాద్, ఉసికల వెంకటేశ్వర్లు, మద్దిశెట్టి వంశీ, మద్దిశెట్టి ప్రకాష్, రెడ్డిబోయిన గోవిందు, వడ్డే సత్యనారాయణ, పొత్తర్లపాటి వెంకటేశ్వర్లు, బందారు పుల్లారావు, ఆనగంటి ధనవయ్య, పెంటికల వీరబాబు, చౌడం నరసింహారావు, కుప్పాల శ్రీను, ముళ్లపాటి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు.



# తంటా తెచ్చి పట్వారిగూడెం పలకరింపు

**అధికార కాంగ్రెస్‌లో అంతర్యుద్ధం**

**దమ్మపేట మండలంలో రచ్చరచ్చ**

**రెండు బలమైన గ్రూపుల మధ్య పోరు**

**మధ్యలో రిఫైనరి పై పామాయిల్ రైతుల కన్నెర్ర**

**ఎటు చెప్పాలో తోచక ఎంఎల్ఏ కి సంకటం**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

ప్రజలు కాంగ్రెస్ కి అధికారమిచ్చి నెల గడిచిందో లేదో.,అప్పుడే అంతర్యుద్ధం మొదలైపోయింది. దమ్మపేట కు ఉత్తర వాయువ్య దిక్కునున్న పట్వారిగూడెం కేంద్రంగా పుట్టిన అల్పపీడన ద్రోణి.,నియోజకవర్గమంతా పెను తుఫాన్ సృష్టించబోతున్నది. రెండు బలమైన అధికార కేంద్రాలు-రెండు వర్గాలుగా విడిపోయి తగవులాడుకుంటున్నాయి. గడచిన వారంరోజులుగా ఇదే వరస. నిజానికి ఘర్షణకు కారణం చాలా చిన్నది. దాన్ని "కోతిపుండు బ్రహ్మ రాక్షసి" సామెతలా కెలికి కెలికి పెద్దది చేశారు. అది ఎంత దాకా వచ్చిందంటే ఈ రెంటి కేంద్రాల అగ్రజుల స్థాయికి అప్రదిష్ట తెచ్చేంతగా పరిస్థితులు నానాటికీ క్షీణిస్తున్నాయి. అసలేం జరిగిందో చూద్దాం.

**పరామర్శ తెచ్చిన తంటా :**

అశ్వారావుపేట నియోజకవర్గంలోని రెండు ప్రధాన సామాజిక వర్గాలను రెండుగా విడదీసి చూసినప్పుడు.,ఎవరి వర్గానికి వారు విడివిడిగా "ఇద్దరు" ప్రముఖులు మొన్నటి కాంగ్రెస్ రాజకీయాన్ని నడిపిన సంగతి తెలిసిందే. ఐతే ఖమ్మం జిల్లా స్థాయికి సంబంధించి గతంలో ఛైర్మెన్ గా పనిచేసిన నాయకులొకరు పైన ప్రస్తావించిన ఇరు సామాజిక వర్గాల్లోనూ ఆప్తునిగా మెలిగారు. కాకపోతే ఓ సీనియర్ అమాత్యుడే ఈయన్ని రాజకీయంగా పైకి తెచ్చారనే ప్రచారం ఉంది. తదుపరి కాలంలో సదరు మాజీ ఛైర్మెన్.,సీనియర్ ని వదిలేసి మరో శ్రీమంతుడైన రాజకీయ ప్రముఖుని ప్రధాన అనుచరునిగా ఇమిడిపోయారు. ఈ క్రమంలో పట్వారిగూడెం గ్రామంలో ఓ నాయకుడు గుండెసంబంధిత ఆపరేషన్ చేయించుకున్నారీ మధ్య. సదరు మాజీ సార్.,వారం క్రితం పరామర్శకు వచ్చారు. ఐతే యాధృచ్ఛికమో కాంగ్రెస్ పార్టీ ఖర్మమో తెలియదు గానీ, అదే సమయానికి మరో ప్రముఖుడు కూడా అక్కడికి చేరుకున్నారు. ఈ స్థానిక ప్రముఖుడు గడచిన ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం కోసం పనిచేయడంతో.,ఇంకేముంది ఉప్పుకి నిప్పు తోడయ్యింది. ఈ సన్నివేశాలు సామాజిక మాధ్యమాల్లో పాకిపోయాయి. రాజకీయం మొదలైపోయింది. సదరు మాజీ ఛైర్మెన్‌కి వ్యతిరేకంగా పోస్టింగులు ఊపందుకున్నాయి. గతంలో పాలేరు నియోజకవర్గపు ఎన్నికల గతాన్ని తవ్వి దాన్నితెచ్చి పట్వారిగూడెం పలకరింపుకు ముడిపెట్టారు. ఈ కామెంట్లు ఒక్క రవ్వ హద్దు దాటటంతో వ్యవహారం పోలీస్ స్టేషన్ దాకా వెళ్ళింది. ఎంఎల్ఏ జారె ఆదినారయణ ఇంటివద్ద పంచాయతీ చేయాల్సి వచ్చింది. నిజానికి ఘర్షణ పడుతున్న రెండు వర్గాల వాదనా పరిశీలిస్తే ఇద్దరిదీ కరెక్టే అనిపించేలా ఉంది. ఎన్నికలు ముగిసి నిండా నెలకాలేదు. దీంతో ఆ వేడి చల్లారలేదు. పట్వారిగూడెం మీద ఓ ప్రధాన సామాజిక వర్గం బుసలు కొడుతున్న స్థితిలో ఆ మాజీ ఛైర్మెన్ ఇలా చేయడమనేది మా మనోభావాలను రెచ్చగొట్టడమే అంటూ ఈ వర్గం వాదిసున్నది. ఐతే ఇందులో ఎలాంటి దురుద్దేశాలూ లేవని, ఏదో మానవత్వ ధోరణిలో పలకరింపుకు వెళితే.,ఆ ఇంటికి ఎవరెవరో వ్యక్తులు వస్తారని, వాళ్ళందరితో తమకు నిమిత్తం ఏమిటని.,మాజీ ఛైర్మెన్ అనుచరులు ఖండిస్తున్నారు. అంత మాత్రాన కట్టుతప్పి వ్యాఖ్యలు చేయడం సరికాదని వాళ్ళ వాదన. ఈ నేపథ్యంలో ఎంఎల్ఏ దగ్గర బుధవారం రాత్రి పంచాయతీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. కనీస క్షమార్పణ కోంగా, అందుకు అవతలి వాళ్ళు ససేమిరా అన్నారట. బాల్ పోలీస్ కోర్టుకి చేరింది. ఈ పర్యవసానం అధినేతలకే తలనొప్పులు తెచ్చే స్థాయికి చేరుకున్నది. రెండు గ్రూపులుగా విడిపోయి మనస్పర్ధలు పెంచుకుం టున్నారు. ఇది చూస్తున్న ప్రజలముందు పార్టీ చులకనై పోతున్నది. అగ్రజులిద్దరూ పరిస్థితిని చక్కదిద్దు తారో., మనస్పర్ధ మరింత ముదురుతుందో చూడాలి.

**రిఫైనరి ప్రకటన మరో సమస్య :**

ఇదిలా ఉంటే మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ అబ్యర్ధి జారె.ఆదినారాయణ "పామాయిల్ రిఫైనరి" సాధించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వేలాది మంది రైతులు దీనిమీద బాగా ఆశపెట్టుకున్నారు. కానీ ఇంతలోనే తెలంగాణా ఆయిల్‌ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దీన్ని "సిద్దిపేటలోనే" ఏర్పాటు చేస్తున్నట్లు ఇక్కడికే వచ్చి మరీ ప్రకటించారు.

దీంతో మళ్ళీ రైతుల్లో నిరుత్సాహం మొదలయింది. ఎండి స్టేట్‌మెంట్‌ని కనీసం ఖండించినా బాగుండేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

సిద్దిపేటలో పెట్టుకుంటే పెట్టుకున్నారు. అది ఫెడరేషన్ ఉన్నతాధికారుల విచక్షణాధికారం. కానీ 80శాతం దాకా క్రూడాయిల్ లభ్యత ఉన్న ఈ ప్రాంతంలో కూడా యూనిట్ పెట్టాలని అనుకోవాలి కదా, అందుకు శాసనసభ్యులు నడుం బిగించాలి కదా అంటూ రైతాంగం నిరాశనింపుకుంటున్నది.



## గ్రంథాలయ సంస్థల వ్యవహారాలు, విధుల నిర్వహణ ఇంచార్జిగా అదనపు కలెక్టర్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 11 - ప్రభాతవార్త:

జిల్లా గ్రంథాలయ సంస్థలకు సంబంధించిన వివరాలు, విధులను నిర్వహించడానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూధన్‌రాజును పర్సన్ ఇంచార్జిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు అదనపు కలెక్టర్ ఇంచార్జిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

## వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం : అదనపు కలెక్టర్ రాంబాబు

కొత్తగూడెం, జనవరి 11 - ప్రభాతవార్త:



వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం అని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. గురువారం ఐడీవోసీ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న 217వ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో వడ్డే ఓబన్న నిర్వహించిన పాత్ర అనిర్వచనీయమైందని చెప్పారు. తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడైన వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషమని, ఆయన అందించిన స్ఫూర్తి మనమందరం స్మరించుకోవాలని అన్నారు. వడ్డే ఓబన్న జీవితం మనందరికీ ఆదర్శమని, వారి విలువలు, సచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఇందిర, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు బోదాసు కనకరాజు, దుర్గారావు, గండికోట దేవేందర్, గుర్రం శ్రీనివాస్, పెనుగొండ సాంబశివరావు, డైరెక్టర్ కుంచపు కాశీ, కుమారస్వామి, పల్లెపు సాయిరాం, ముద్దంగుల వెంకటేశ్వర్లు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## హెచ్ఐవీ ఎయిడ్స్‌పై పల్లె సుద్దుల కళాజాత

కొత్తగూడెం, జనవరి 11 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ సహకారంతో పట్టణంలోని బస్టాండ్ సెంటర్, రైల్వే స్టేషన్ సెంటర్లలో హెచ్ఐవీ ఎయిడ్స్‌పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలూరి రాము జానపద కళాబృందం పల్లె సుద్దుల కళారూపం ద్వారా ప్రజలకు వివరించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష పాల్గొని మాట్లాడుతూ... హెచ్ఐవీ ఎలా వస్తుంది కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరంగా వివరించి తల్లి నుంచి బిడ్డకు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. ఏఆర్‌టీ మందుల ప్రాధాన్యత, గర్భిణీలకు హెచ్ఐవీ టెస్టులు తప్పకుండా చేయించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుకృత, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మోహన్, డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ రాంజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# కోడిపందాలు, పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవు



**- కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్**

చంద్రుగొండ, జనవరి 11 - ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో కోడి పందాలు, పేకాట జూదం, వంటివి నిర్వహిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ హెచ్చరించారు. గురువారం చంద్రుగొండ పోలీసే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముందుగా ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సంతోషాలతో పండుగ జరుపుకోవాలని, పండుగ పేరుతో కొంతమంది పేకాట, కోడిపందాలు, జూదం వంటివి నిర్వహిస్తున్నారని, అది చట్టరీత్యా నేరమన్నారు. అలాగే గతంలో కూడా కొంతమంది వద్ద నుంచి కోడి కత్తులు, కోడి పుంజులను స్వాధీనపర్చుకున్నామని, మరలా ఎవరైనా కోడి పందాలు కోసమని కోళ్లను పెంచిన అలాగే కోడి కత్తులు తయారు చేసినా వారిపై బైండోవర్ కేసులతో పాటు నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జూలూరుపాడు సీఐ ఎం.శ్రీనివాస్, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, జూలూరు పాడు ఎస్సైలు మాచినేని రవి, సయ్యద్ షాహినా, బి.పురుషోత్తం పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు, ఆరోగ్యానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుంది

**- జిల్లా అడిషనల్ ఎస్పీ విజయబాబు**

కొత్తగూడెం స్పోర్ట్స్, జనవరి 11 - ప్రభాతవార్త:




జిల్లా చైనీస్ కుంగ్‌ఫూ కరాటే అసోసియేషన్ సమావేశం స్థానిక క్రీడామైదానంలో అసోసియేషన్ ప్రతినిధి ఆదినారాయణ, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రతినిధి ఇనిగాల మొగిలి పర్యవేక్షణలో నిర్వహించారు. జిల్లా అసోసియేషన్ కమిటీ సభ్యులు కరాటేలో గత 20 సంవత్సరాల నుంచి పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎన్నో వందల మందిని ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తీర్చిదిద్ది ఎన్నో పథకాలు, అవార్డులు గెలుపొంది జిల్లా కీర్తి చాటిన కాశిమళ్ల పద్మను అసోసియేషన్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో షీటీమ్ ఇన్‌స్పెక్టర్ రమాదేవి, అసోసియేషన్ ప్రతినిధులు ఆదినారాయణ, కాశీహుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు





## రెజోనెన్స్ శ్రీనగర్‌లో .. గంగిరెద్దుల, హరిదాసుల ఆటపాటలు

ఖమ్మం విద్యావిభాగం,జనవరి 11, ప్రభాతవార్త ః

స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజోనెన్స్ స్కూల్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందుగానే చిన్నారుల కేరింతల నడుమ, హరిదాసుల ఆటపాటలతో, బోగిమంటలతో అంబరాన్నంటేలా సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె వాతావరణాన్ని తలపించేలా రంగవల్లులు, గొబ్బెమ్మలు, గాలిపటాలు, బొమ్మల కొలువు, పిండి వంటకాలతో పాటు విద్యార్థులు హరిదాసుల వేషధారణలు, గంగిరెద్దుల ఆటలు మన సంస్కృతి, సాంప్రదాయాలతో అందరిని ఆకట్టుకున్నాయి. బంతిపూలు, చెఱుకు గడ్డలు, మామిడి తోరణాలతో రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ సంక్రాంతి వేడుకలకు అద్భుతమైన వేదికగా మారింది. అనంతరం సంక్రాంతి సంబురాలతో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని మాట్లాడుతూ.... సూర్యభగవానుడు మకర రాశిలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా గ్రామాలలో రైతుల వ్యవసాయం సమృద్ధిగా జరిగి కొత్త పంటలు ఇంటికి వచ్చినందున బోగి, మకరసంక్రాంతి, కనుమని జరుపుకుంటామంటూ తల్లిదండ్రులు పతంగులు ఎగురవేయడానికి ఆధారమైన ధారంలాంటి వారిని, ధారం తెగితే పతంగులు కింద పడిపోతాయంటూ విద్యార్థులు కూడా పతంగుల మాధిరిగా ఆకాశమంత ఎత్తులకు వెళ్ళి ఉన్నత స్థానాలను అధిరోహిస్తూ మన ఎదుగుదలకు కారణమైన తల్లిదండ్రులను, బంధువులను, గురువులను మరచిపోకుండా విద్యను అందించిన స్కూల్‌కు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయులు ఎం ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## త్రివేణిలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబురాలు

ఖమ్మం విద్యావిభాగం, జనవరి 11, ప్రభాతవార్త ః

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో సంక్రాంతి సంబురాలు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల అధ్యాపకులు భోగి పళ్ళను పోసి ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థినులు చక్కని రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బిళ్ళను పెట్టి గొబ్బి పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డా॥ గొల్లపూడి వీరేంద్రచౌదరి, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, అశోక్, క్యాంపస్ ఇన్‌చార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెజోనెన్స్ ఇన్ఫో పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

ఖమ్మం విద్యావిభాగం, జనవరి 11, ప్రభాతవార్త ః

స్థానిక వీడీయోస్ కాలనీలోని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో సంక్రాంతి వేడుకలు ఆనందో త్సాహాలతో గురువారం జరుపుకు న్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని రంగు రంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టి, నవధాన్యాలు, బంతిపూలు, పసుపు, కుంకు మలతో అలంకరించారు. వేదికలు అట్టహా స్యంగా కన్నుల పండుగ నిర్వహించారు.




ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ఆర్వీ నాగేం ద్రకుమార్, నీలిమ, కె శ్రీధర్‌రావు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయ, సిబ్బంది పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్య సేవలో ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. గురువారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన ఈయనకు దేవస్థాన సూపరింటెండెంట్ సాయిబాబా సాదరంగా స్వాగతం పలికారు. పీవో ముందుగా అంతరాలయంలో ప్రత్యేక పూజలు



నిర్వహించారు. దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మితాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశ్వీచనం అందజేశారు. అధికారులు శాలువాతో సత్కరించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం కుటుంబసభ్యులతో మ్యూజియంను తిలకించారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహణ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

గురువారం స్థానిక గంటి మల్లన్న శివాలయం ట్రంక్ రోడ్డు నందు వాసవి వనిత క్లబ్ ఖమ్మం, వాసవి గ్రేటర్ క్లబ్ ఖమ్మం సంయుక్త ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వీఎన్.సిల్వర్ స్టార్ కేసీజీఎఫ్ అడిషనల్ ట్రెజరర్ ఎల్గం సుజాత న్యాయవాది, జెసీ, ఓంకార్ అతిధులుగా విచ్చేశారు. ఉషారాణి, శ్రీదేవి, న్యాయ



నిర్ణేతలుగా వ్యవహరించడం జరిగింది. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరిగింది. బహుమతులను, ముగ్గు వేసిన ప్రతివారికి బహుమతులను ఇవ్వడం జరిగింది. ప్రథమ బహుమతి హైమావతి, ద్వితీయ



బహుమతి వాసవి, తృతీయ బహుమతి వాణి పొందారు. ఈ కార్యక్రమంలో శశి కాలా, సీతామహాలక్ష్మి, స్వరూప, విజయలక్ష్మి, భవాని, అనురాధ, నారాయణి, ఉష, శ్రీదేవి, శిరీష, తదితర వాసవి వనితలు పాల్గొన్నారు.






## జూనియర్ కళాశాలల ఆర్గనైజింగ్ సెక్రటరీగా సతీష్‌బాబు ఎంపిక

ఖమ్మం విద్యావిభాగం,జనవరి 11, ప్రభాతవార్త ః

తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ జూనియర్ కళాశాల ఆర్గనైజింగ్ సెక్రటరిగా ఖమ్మం డాక్టర్స్ మెడికల్ జూనియర్ కళాశాలకు చెందిన నిర్వాహకులు రాయల సతీష్‌బాబు గురువారం ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ సెక్రటరీగా సతీష్‌బాబు ఎంపిక కావడం పట్ల జిల్లా అధ్యక్షులు శేషగిరి, వీరారెడ్డి, ఇతర జిల్లా నేతలు అభినందించారు.

## ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించాలి

### -బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



తెలంగాణలో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి వాగ్దానాల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టడం అమలు చేయడం హర్షనీయమైన విషయమని, మహిళలకు ఎక్స్‌ప్రెస్ బస్సులు, గ్రామీణ బస్సులకు మాత్రమే ఈ అనుమతి ఉన్నది, దూర ప్రయాణం చేయడానికి మహిళలకు కొంత ఇబ్బందికరంగానే ఉన్నది కాబట్టి తెలంగాణ ముఖ్యమంత్రి మహిళల గురించి ఆలోచించి సూపర్ లగ్జరీ బస్సులలో ఏసీ బస్సులలో బస్ టికెట్‌పై 15శాతం రాయితీ ఇస్తే బాగుంటుందని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి తెలంగాణ ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు. నేటి సంక్రాంతి పండుగ సందర్భంగా వివిధ దూరప్రాంతాలకు వెళ్లే మహిళలు ఇబ్బందులేకుండా ఉంటుందని, మహిళలకు ఈ అవకాశం కల్పించాలని ఈ రాయితీ సౌకర్యం కల్పించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను 100 రోజులలో అమలు చేస్తుంది : సీపీఐ

చర్ల ప్రభాతవార్త:



చర్ల మండలంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు నానిపల్లి భద్రం అధ్యక్షతన జరిగింది. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు హామీ పథకాలను కచ్చితంగా వందరోజులలో పూర్తి చేస్తుందని అన్నారు. ప్రజా సమస్యల పరి ష్కారం కోసం అలుపెరుగాని ప్రజాపోరాటాలు నిరంతరం నిర్వహి చేది సీపీఐ పార్టీ అన్నారు. ప్రజల కోసమే పనిచేస్తుందన్నారు. 2024 పార్టీ సభ్యత్వాన్ని ఈనెల జనవరి 25వ తేదీ కల్లా పూర్తీ చేసి జిల్లా కేంద్రానికి పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నూప పోతయ్య, ఎంపీటీసీ పొలంవా రామారావు, నూప తిరుపతిరావు, పాలెం సత్యనారాయణ, మల్లం నాగేశ్వరరావు, కోడి రెక్కల రాజారావు, ఉప్పులూరు నాగరాజు, శ్రీను, సందీప్, ముత్తయ్య, మూసకి రాజా, కరటం గంగయ్య, పొడియం సీతయ్య, వెంకట, నరసమ్మ, కాక్కర్ల అనసూర్య, పొడియం గంగయ్య పాల్గొన్నారు.




## ఫస్ట్ఎయిడ్ కిట్లు పంపిణీ

పినపాక, జనవరి 11, ప్రభాతవార్త



మండల పరిధిలోని ఐడిపిఎస్ ఆదివాసీ గ్రామాలైన చింతలపాడు, టేకులగూడెం గ్రామాల్లో ఏ నాగార్జున్ హైదరాబాద్ వారి మిత్రుల (సమిష్టి సహస్ర సహకారంతో) ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ఆధార్ సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఆధార్ సంస్థ డైరెక్టర్ తోలెం రమేష్ మాట్లాడుతూ గ్రామంలో పిల్లలకు, పెద్దలకు జ్వరాలు, దెబ్బలు, చర్మ వ్యాధులకు సంబంధించి రుగ్మతకు సంబంధించిన మందులను పంపిణీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమయ్యే ప్రాథమిక వైద్యానికి ఉపయోగపడతాయని, వాడిని ఉపయోగించుకుని మెరుగైన వైద్యానికి స్థానిక ప్రాథమిక వైద్య కేంద్రానికి వెళ్లి వైద్యులను సంప్రదించాలన్నారు. ఫస్ట్ ఎయిడ్ కిట్ సహకారం అందించిన హైదరాబాద్ నాగార్జున్ టీమ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కిట్లను కలం చంద్రకళ, సామాజిక కార్యకర్త మడివి జమునలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆధార్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గొగ్గల ఆర్కే దొర, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పొలాలను పరిశీలించిన వ్యవసాయధికారి లక్ష్మణ్‌రావు

పినపాక, జనవరి 11, ప్రభాతవార్త



మండల పరిధిలోని ఇ.బయ్యారం గ్రామానికి చెందిన ముక్కు సుబ్బారెడ్డి అనే రైతు యంత్రంతో నాటు వేసి సాగు చేసిన పంట పొలాన్ని మండల వ్యవసాయ విస్తరణాధికారి కొమరం లక్ష్మణ్‌రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో నీరు ఎక్కువగా ఉండడం వలన నాచు వచ్చిందని, ఈ నాచు నివారణకు వరి మడుల్లో నీరు లేకుండా ఎండ కడితే నాచు చనిపోతుందని రైతులకు అవగాహన కల్పించారు. నాచు చనిపోయిన అనంతరం నీరు పెట్టినట్లయితే సరిపోతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో గీదా కొండయ్య, బాబు, అంకిరెడ్డి స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి కోల్పోయామని ఆటో డ్రైవర్ల నిరసన

అశ్వాపురం,జనవరి11,ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణంచేయడంతో తాము ఉపాధి కోల్పోయామని ఆటో డ్రైవర్లు గురువారం మండలకేంద్రంలో ఆటోలతో ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐలకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు రాక ఉన్నత విద్యలు చదివిన యువకులు ఆటోలు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి దారుణంగా మారిందని ఫైనాన్స్ సంస్థలు వేధిస్తున్నందున ప్రభుత్వం ఆటోవాలాకు ప్రత్యామ్నాయ పథకం ప్రవేశపెట్టి ఉపాధి కల్పించాలని కోరారు. సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ ఆటో యూనియన్ నాయకులు బాగోతపు సతీష్ సాదం యాదగిరిరెడ్డి ఏళ్ళబోయిన కోటేశ్వరరావు దేవునూరి సీతయ్య చెలికాని శ్రీను చంద్రం కొమ్ము రాంబాబు రాజులు మందా రాంబాబు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గులు పోటీలు అభినందనీయం

### -పినపాక ఎమ్మెల్యే పాయం సతీమణి ప్రమీల

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి11:

అచ్చ తెలుగు పండుగ సంక్రాంతికి ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు వాసవి, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సతీమణి పాయం ప్రమీల అన్నారు. ఆమె గురువారం స్థానిక కిన్నెర కల్యాణ మండపంలో మణుగూరు వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమాని హాజరై మాట్లాడారు. మన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ముగ్గుల పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆమె దోసపాటి లక్ష్మీతో కలిసి ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వనితా, వాసవి క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు కేశా ప్రసాద్, మిట్టపల్లి శ్యామ్, నాగరాజు, అంజలి, వసుధ, పద్మజా, ఉమా, మాధవి, నాగరత్నం, మణి, స్వరాజ్యం, నారాయణమ్మ, శేషుబాబు, విశ్వనాథ్‌గుప్తా, నర్సింహారావు, కృష్ణమూర్తి, మురహరి, ఆయా క్లబ్‌ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## కొత్త బొగ్గు గనులు ప్రారంభించేలా పని చేస్తాం

### మణుగూరు ఏరియాలో మాదే నైతిక విజయం

### -మణుగూరు ఏరియా ఫిట్ మీటింగ్‌ల్లో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి11:



సింగరేణి భవిష్యత్ నూతన బొగ్గు గనులపైనే ఆధారపడి ఉందని, అన్ని ఏరియాల్లో కొత్త గనులు ప్రారంభించేలా పని చేస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీ వద్ద జరిగిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో రాజకీయ జోక్యంగా ఉండకూడదని అసెంబ్లీ ఎన్నికల సమయంలో పిలుపు నిచ్చామని అదే ఏజెండాతో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంఘం మంత్రులు, ఎమ్మెల్యేతో ప్రచారం నిర్వహించిందన్నారు. ఎన్నో రకాలుగా కార్మికులను ప్రలోభపెట్టారని అయినప్పటికీ ఏఐటీయూసీకి సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీకి అత్యధిక మెజార్టీ ఇచ్చి గుర్తింపు హోదా కల్పించిన కార్మిక వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో మణుగూరు ఏరియాలో నైతిక విజయం మాదే అన్నారు. ఏరియాలోకూడా నూతన బొగ్గు బావుల ఏర్పాటు అత్యంత అవసరం అన్నారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి సింగరేణిలో నూతన గనుల ప్రారంభించేలా కృషి చేస్తామని, సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం కష్టపడుతామని అన్నారు. యావత్ సింగరేణి కార్మికవర్గం హక్కుల సాధన కోసం కార్మికుల పక్షాన పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య, జనరల్ సెక్రటరీ రాజ్‌కుమార్, ఏరియా బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్, రామనర్సయ్య, మేకల ఈశ్వర్‌రావు, పుల్లారావు, ఆవుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ముందుగానే ప్రయాణికులు ప్లాన్ చేసుకోవాలి

### -మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి11:



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముందుగానే ప్రయాణికులు ప్లాన్ చేసుకోవాలని, చివరి రోజువరకు వేచి ఉండవద్దని మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి అన్నారు. ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడారు. మహాలక్ష్మీ పథకంలో భాగంగా మాములు రోజుల్లోనే రద్దీ అధికంగా ఉంటుందని, పండుగ సందర్భంగా మరింత రద్దీ పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రయాణికులు మూకుమ్మడిగా కాకుండా తమకు వీలైన సమయాల్లో ముందస్తుగా ప్రయాణానికి ప్లాన్ చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఏజెన్సీప్రాంత గౌడ్‌లకు ఎస్టీ కులధృవీకరణ పత్రాలు జారీచేయాలి

అశ్వాపురం,జనవరి11,ప్రభాతవార్త.



అనాదిగా ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తూ కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న గౌడ కులస్తులకు ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని గౌడ సంక్షేమ సంఘం భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ ప్రియాంక అలాకు వినతిపత్రం అందజేయడంపట్ల గౌడ సంఘం మండల అధ్యక్షులు అండెం గంగరాజు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి ఏజెన్సీప్రాంత గౌడ కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వాలని కేసీఆర్‌ను డిమాండ్ చేశారని,ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినందున గౌడ కులస్తులకు ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు జారీ చేసేందుకు జీఓ జారీ చేయాలని కోరారు.

## ఆక్రమిత రహదారి పనులు ముమ్మరం

### ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### తహసీల్దార్ వీరభద్రప్రసాద్, ఎంపిఓ వెంకటేశ్వరరావు

పినపాక, జనవరి 11, ప్రభాతవార్త

వాహన ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తహసీల్దార్ వీరభద్రప్రసాద్, మండల పంచాయతీ అధికారి జి.వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం ఎక్స్ రోడ్డు ప్రధాన రహదారి ఎంతోకాలం నుంచి వ్యాపారస్తుల ఆక్రమణకు గురై ఇరుకుగా మారింది. రహదారికి ఇరువైపులా వ్యాపారస్తులు తమ వ్యాపారాల నిమిత్తం కొంత ఆక్రమించి ఉన్నారు. రహదారి ఇరుకుగా మారడం వలన వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యకు స్పందించిన మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, స్థానిక ఏడూళ్ల బయ్యారం పోలీసులు, రెవెన్యూ అధికారుల సాయంతో దుకాణ యాజమానులకు నోటీసులు ముందుగానే అందజేసి రహదారికి ఇరువైపులా 20 అడుగుల వెడల్పు ఆక్రమిత ప్రాంతాన్ని యంత్రాల సాయంతో పనుల చేపట్టారు. రహదారి పనులు జరుగుతున్న నేపథ్యంలో తహసీల్దార్ వీరభద్రప్రసాద్ గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆక్రమిత ప్రధాన రహదారిని తిరిగి వాడుకలోకి తీసుకొచ్చే క్రమంలో ఎంపిఓ వెంకటేశ్వరరావు చేస్తున్న ప్రయత్నాన్ని ఆయన అభినందించారు. రహదారి ఇరుకుగా ఉండడం వల్ల వాహన ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఎంపిఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాహనదారులకు, ప్రయాణీకులకు, స్థానికులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. అదేవిధంగా మరికొద్ది రోజుల్లో మేడారంలో జరగనున్న మహాజాతరకు రద్దీ ఎక్కువగా ఉండి ప్రయాణీకుల వాహనాల రద్దీ పెరుగుతుందని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. స్థానిక యాజమానులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పోలీసు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## చలో పార్లమెంట్ ముట్టడిని జయప్రదం చేయాలి



*మరిపెడ,జనవరి11,ప్రభాతవార్త*

భారత విద్యార్ధి ఫెడరేషన్ ఆధ్వర్యంలో భారతదేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి జనవరి 12న ఛలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పెద్దబోయిన వీరబాబు విద్యార్థి నాయకులను కోరారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని ఠాగుర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ బాలికల కమిటీ సమావేశం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్‌షిప్స్ ఇప్పటి వరకు రాలేదన్నారు. నూతన యూనివర్సిటీలు తీసుకొస్తానని చెప్పి కేంద్ర ప్రభుత్వం ఎలక్షన్‌ల ముందు హామి ఇవ్వడం జరిగిందని ఇప్పటి వరకు ఆ ఊసే ఎత్తడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విశ్వవిద్యాలయాలను తెలంగాణ రాష్ట్రానికి ఇస్తామని హామి ఇచ్చినప్పటికి ఇప్పటి వరకు అమలుకు నోచుకొని దుస్థితి నెలకొందని అన్నారు. నూతన విద్యావిధానాన్ని వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిహస్తున్న పార్లమెంట్ ముట్టడిలో విద్యార్ధిని విద్యార్థులంతా అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్ధిని నాయకురాళ్లు స్వాతి, స్వప్న, శ్రావణి, మహేశ్వరి, మమత, ప్రియాంక, స్పందన, సంధ్య, ప్రియదర్శిని, లక్ష్మి, హారిక, ఉమ పాల్గొన్నారు.

## రాయతీ చలాన్‌ల గడువు పొడిగింపు

*మరిపెడ,జనవరి11,ప్రభాతవార్త*

రాయితీ చలాన్‌ల చెల్లింపుకు గడువు ఈ నెల 10న ముగిసినందున ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి జనవరి నెలాఖరు వరకు పొడిగించినట్లు మరిపెడ ఎస్సై తాహెర్‌బాబా తెలిపారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు, ఆటోలకు 80శాతం, ఆర్టీసీ బస్సులకు 90శాతం, ఇతర వాహనాలకు 60శాతం ప్రభుత్వం రాయితీ కల్పించిందన్నారు. మీ వాహనాల మీదగాని,



మీకు తెలిసిన వారి వాహనాల మీద గాని చలాన్‌లు ఉంటే వెంటనే కట్టించాలని సూచించారు. ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట రెండవ ఎస్సై మౌలాన ఉన్నారు.

### మైనార్టీ అధికారిని ప్రశ్నించిన ముస్లిం జెఏసి నాయకులు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి11,ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా మైనార్టీ శాఖలో ఇటీవల జరిగిన ఉద్యోగ నియామకాల్లో వచ్చిన ఆరోపణలపై గురు వారం ముస్లిం జెఏసి ఆధ్వర్యం లో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అహ్మద్ ఖాన్ ప్రశ్నించారు. మైనార్టీ హాస్టల్లో ఇష్టానుసారంగా నియామకాలు చేపట్టి అర్హులకు ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. ఇలాంటి అవకతవకలు జరుగకుండా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ముస్లిం జెఏసి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి మహమూద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.డి జహీరుద్దిన్, పట్టణ కార్యవర్గ సభ్యులు మహ్మద్ అలీం తదితరులు పాల్గొన్నారు.

### డిస్కౌంట్ ఛలానాల చెల్లింపు ఈనెల31 వరకు పొడిగింపు

*గార్ల, జనవరి11 ప్రభాతవార్త:*

పెండింగ్ ట్రాఫిక్ చలానాలను చెల్లించుటకు ప్రభుత్వం ఈనెల31 వరకు పొడిగించినట్లు ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ పెర్కొన్నారు. పెండింగ్ చలానాలను చెల్లించుటకు మొదట ఇచ్చిన గడువు ఈనెల10వ తేదివరకు ముగిసిందని, చెల్లించాల్సిన తమవాహనాల ట్రాఫిక్ పెండింగ్ చలానాలను ఈనెల31 వరకు చెల్లించాలని సూచించారు.

## ఎమ్మెల్యే కలిసిన గణేష్ దంపతులు



*ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త11:*

ఇటీవల జరిగిన అసెంబ్లి ఎన్నికల్లో భారీ మేజార్టీతో ఎమ్మెలేగా గెలుపొందిన కోరం కనకయ్య తిరుపతి వెళ్ళి ఏడుకొండల వెంకన్న స్వామిని దర్శించుకోని తిరగి వచ్చిన సందర్భంగ గణేష్,రాణీ దంపతులు అయన వారి క్యాంపు కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులోజరిగే అన్ని ఎన్నికల్లో పార్టీని విజయపథంలో నడిపించే అ భవంతుడు అయనకు ఆయూఆరోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత



*ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త11:*

ఇల్లందు నుంచి ఖమ్మంకు అక్రమం తరలిస్తున్న రెండు లక్షల విలువ చేసే టేకు కలపను ఆటవీశాఖ అధికారులు పట్టుకున్నారు.అక్రమం కొమరారం రేంజ్‌నుంచి తరలిస్తున్నట్లు సమాచారం రావటంతో తాము కాపుకాసి పట్టుకున్నట్లు ఎఫ్‌ఢీఓ వెంకన్న తెలిపారు.పట్టుబడిన కలపను కలప డిపోకు తరలించినట్లుతెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.అనుమతులు లేకుండా అక్రమంగ కలపను తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

## మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లను అద్దెకు ఇవ్వండి




*ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త11:*

మున్సిపాల్టీ పరిధిలో నిర్మించిన దుకాణ సముదాయన్ని అద్దె ప్రతిపథికన అర్హులైన పేద వ్యాపారులకు అద్దెకు ఇవ్వలని ఇఫ్టూ అనుబంధం మున్సిపల్‌కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యాకుబ్ షావలి మున్సిపల్ అధికారులను కోరారు.కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలు నిరుపయోగంగాఉన్నాయని వీటిని తక్షనమే వినియోగంలోకి తీసుకోని రావాలన్నారు.తద్వర మున్సిపల్ శాఖకు అదాయం సమకురుతుందన్నరు.దీంతో వేతనాలు చెల్లించికష్టాలు తొలగిపోయాన్నారు.

### పోరాడే కమ్యూనిస్టులకు ప్రజలు అండగా ఉండాలి

*కురవి,జనవరి11,ప్రభాతవార్త*

పేదల హక్కుల కోసం పోరాడే కమ్యూనిస్టులకు ప్రజలు అండగా నిలువాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి కోరారు. గురువారం మండలకేంద్రంలోని దూదికట్ల సారయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామీణ స్థాయిలో పేదలకు అందేవిధంగా కార్యకర్తలు చురుకుగా పనిచేసి పార్టీ విస్తరణకు తొడ్పడాలని కోరారు. కేంద్రంలో పాలన చేస్తున్న బిజెపి భక్తిని, మతాన్ని కలగలిపి రామ మందిరం పేర అధికారంలోకి రావడానికి ప్రయత్నాలు చేయడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా నిరుద్యోగం దేశంలో పెరిగిపోయిందని విమర్శించారు. ప్రపంచంలో దేశం ఆకలి సూచిలో 132వ స్థానాన్ని ఆక్రమించిందని, 67శాతం సంపద కేవలం ఒక శాతం కుబేరుల చేతిలోకి పోతుందని ఇలాంటి కార్పోరేట్ అనుకూల బిజెపి ప్రభుత్వాన్ని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఇంటికి పంపించాలని అన్నారు.




## గ్యాస్ డోర్ డెలివరీలకు టెండర్లు ఆహ్వానం

*ఇల్లందు ఆర్బన్,జనవరి, ప్రబాతవార్త11:*



సింగరేణి సూపర్ బజార్ నుంచి ఉద్యోగుల ఇంటి వద్దకు గ్యాస్ సిలిండర్లను డోర్ డెలివరీ చేసేందుకు అసరమైన వాహనాల కోసం టెండర్లను అహ్వానిస్తున్నట్లు ఏరియా జీఎం జాన్ ఆనంద్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రెండు సంవత్సరాల పాటు బిపిసీఎల్,హేచ్‌పీసీఎల్‌లకు చెందిన గ్యాస్‌సిలిండర్లను యూనిట్ రేట్ పద్ధతి ప్రతిపాదిక టెండర్లను కోరడం జరిగింది.టెండర్ ధరకాస్తు చేసుకునేందుకు సదరు వ్యక్తులు జాతీయ బ్యాంకుల్లో రూ.97లను చెల్లించి టెండర్ ప్రొసెసింగ్ రుసుముతో పని దినాల్లో ఉదయం 10 గంటల నుంచచి సాయంత్రం 430 గంటలకు వరకు పొందవచ్చు,ధరకాస్తులనుఈ నెల 31వ తేది మధ్యహన్నం 12 గంటల వరకు ధరకాస్తును స్వీకరించబడుతాయన్నారు.

## మార్గదర్శిని పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

*ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త11:*



సంక్రాంతి పండుగ సందర్భంగ మార్గదర్శిని పాఠశాలలోని విద్యార్థినిలకు పాఠశాల యజమాన్యం ముగ్గుల పోటీలను నిర్వహించారు.దేశ సంస్కృతి, సాంప్రదాయలను కాపాడుకునేందు,భవిష్యత్ తరాలకు తెలియజేసేందుకు ఇలాంటి పోటీలు కార్య క్రమాలు దోహదపడతాయనే ఉద్ధేశ్యంతో ఈ పోటీలను నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్వ పల్లి రాధాకృష్ణ తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారికి మున్సిపల్ చైర్మన్,పాఠశాలడైరెక్టర్ దమ్మాలపాటీ వెంకటేశ్వరరావు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## మహబుబాద్ ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం కలిపించడి

*ఇల్లందు,అర్బన్,జనవరి, ప్రబాతవార్త11:*



గడిచిన అసెంబ్లి ఎన్నికల్లో ఇల్లందు టికేట్ ఆశించితాను పార్టీ పెద్దల సూచనల మేరకు పోటీ నుంచి తప్పుకోవటం జరిగిందని దీనీ దృష్ట్యా త్వరలోజరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మహబుబాద్ పార్లమెంట్ నుంచి పోటీ చేసేందుకు అవకాశం కలిపించాలని డాక్టర్ గుగులోత్ రవి,టీపీపీసీ వర్కింగ్ ప్రెసిండెంట్ మహేష్‌గౌడ్, సీడబ్ల్యుసీ సభ్యురాలు,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షీలను కలిసి విన్నవించారు.ఈ సందర్భంగ వారినికలిసి పుష్పగుచ్చం అందజేసి తనకు న్యాయం చేయలని కోరినట్లు తెలిపారు.

### కురవి పాఠశాలను తనిఖీ చేసిన ఆర్‌జెడి

*కురవి,జనవరి11,ప్రభాతవార్త*

జెడ్‌పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలను గురువారం ఆర్‌జెడి సత్యనారాయణరెడ్డి సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో అమలు జరుగుతున్న ఉన్నతి కార్యక్రమం, డైరీలు, రికార్డులు, బెస్‌లైన్ పరీక్ష పత్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పదొవ తరగతి గదికి వెళ్లి విద్యార్థుల మార్కుల రిజిస్టర్‌లను పరిశీలించారు. తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను ఉపాధ్యాయులతో సమీక్షించి ప్రతి యూనిట్‌పై రివ్యూ బోధన, స్లిప్‌టెస్టులు నిర్వహించిన వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి 100శాతం ఉత్తీర్ణత సాదించే విధంగా చూడాలని ఆదేశించారు.

# సీతారామ ప్రాజెక్టు పనులు పరిశీలించిన మంత్రి తుమ్మల





**సత్తుపల్లి, ప్రభాతవార్త**

మండలం, యాతాలకుంట సమీపంలో 1800 మీటర్ల పొడువున నిర్మిస్తున్న టన్నెల్ పనులను రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేతశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు డా. రాఘమయి దయానంద్, జారె ఆదినారాయణలతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ టన్నెల్ నిర్మాణాలు సత్తుపల్లి ట్రంక్‌కు ఆయువుపట్టు కావడంతో పునులు గత కొంత కాలం నుండి నత్తనడకగా కొనసాగుతున్నాయి. 1800 మీటర్ల పొడవు, 5.50 అడుగుల ఎత్తులో నిర్మించే ఈ టన్నెల్ ఇప్పటి వరకు 180 మీటర్లు ఇంజనీరింగ్ పూర్తి చేశారు. కేవలం 10 శాతం పనులు పూర్తయ్యాయని, మిగతా 90 శాతం పనులు యుద్ధ ప్రాతిపదికన ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టు ఏజెన్సీలు చేపట్టాలని మంత్రి తుమ్మల అధికారులకు సూచించారు. ఈ టన్నెల్ నిర్మాణాన్ని కాంట్రాక్టు ఏజెన్సీలు టెక్నాలజీతో చేస్తున్నప్పటికీ రోజుకు 1 మీటరు వరకే పనులు జరుగుతున్నాయి. ఈ టన్నెల్ పూర్తి కావాలంటే దాదాపు 18 నె లల సమయం పట్టే అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు వ్యక్తం చేస్తున్నారు. సత్తుపల్లి నియోజవర్గానికి ఈ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు రైతాంగానికి అందించాలంటే ఈ టన్నెల్ పనులు పూర్తయితే తప్ప నీరు రాదని, యుద్ధ ప్రాతిపదికన అధికారులు పూర్తి చేయాలని సీతారామ ప్రాజెక్టు ఇన్‌ఇ. ఎస్. శ్రీనివాసరెడ్డి, ఇఇలు కె. సురేష్ కుమార్, శ్రీనివాసచార్యులు, మరియు కాంట్రాక్టు ఏజెన్సీలను మంత్రి తుమ్మల ఆ దేశించారు. ఈ టన్నెల్‌తో పాటు సీతారామ ప్రాజెక్టు కోసం నిర్మిస్తున్న కెనాల్స్‌ను మంత్రి తుమ్మలతో పాటు ఎమ్మెల్యేలు డా. రాఘమయి దయానంద్, జారె ఆదినారాయణలు పరిశీలించారు. మంత్రి తుమ్మల వెంట సీతారామ ప్రాజెక్టు డీఇలు మోతీలాల్, చంద్రశేఖర్, ఏఇలు నర్సి ంహారావు, గఫూర్, సాగర్, కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఏసిపి బొజ్జా రామానుజం, సిఐలు జె. మోహన్‌బాబు, సిహెచ్. హనోక్, కాంగ్రెస్ ప్రముఖులు బిసి సంక్షేమ సంఘం జిల్లా అ ధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసరావు, చల్లగుళ్ల నర్సి ంహారావు తదితరులు ఉన్నారు.

# ఈ రోడ్డు రైతుల కోసమే



**ఆయిల్ ఫెడ్ నిధులపై రైతుల వివరణ**

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**

ఆయిల్‌ఫెడ్ నిధుల నుండి రహదారి రైతుల ప్రయోజనం కోసమేనని రైతు ప్రతినిధులు చీమకుర్తి వెంకటేశ్వరరావు, గుండు రాధ స్వామి తదితరులు వివరణ ఇచ్చారు. మండల పరిధిలోని ఊట్లపల్లి రోడ్డులో 3వ కి. మీటరు నుండి లోపలికి సుమారు కిలోమీటరున్నర గ్రావెల్ ప్యాక్ చేయడం జరిగిందని, దీని కింద 200 ఎకరాలకు పైగా ఉన్నందున ఇది రైతుల ప్రయోజనం కోసమే ఏర్పాటు చేశామన్నారు. ట్రాక్టర్లు లోడ్‌తో వచ్చేటప్పుడు పడిపోతున్నాయని, అందువల్ల ఆయిల్ ఫెడ్ ఎండి మరియు చైర్మన్‌ను అనేక సార్లు విజ్ఞప్తి చేయగా, రైతులు ప్రయోజనాల కోసమే మంజూరు ఇచ్చారు తప్ప ఇందులో ఏ ఒక్క వ్యక్తి ప్రయోజనం లేదని రైతులు వివరించారు.

# నన్ను కూడా విచక్షణా రహితంగా కొట్టారు...

**- అడ్డుకోయినందుకు నాపైన దాడి చేశారు**

**- నాకు న్యాయం చేయండి అంటూ బాధితురాలి వేడుకోలు**



**పాల్వంచ, జనవరి 11 - ప్రభాతవార్త:**

మా యజమానిపై దాడి చేయడానికి వచ్చిన వారిని అడ్డుకోబోగా నాపై కూడా దాడి చేసి కొట్టారని... విచక్షణ రక్షితంగా కొట్టడంతో పాటు దుర్భాషలాడుతూ దూషించారంటూ బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బాధితురాలు గుగులోత్ అనీత మాట్లాడుతూ... తాను పాల్వంచ పట్టణంలోని ధనలక్ష్మీ జువెలరీ షాపులో గత కొంత కాలంగా పనిచేస్తున్నానని, ఈ నెల 6వ తేదీన శనివారం తాను పనిచేసే షాపులోకి కొంచాద సంతోష్, బొంతల బాషా అనే వ్యక్తులు షాపులోకి చొరబడ్డారని, తన యజమాని అయిన లంకా రాముపై దాడి చేశారని అన్నారు. ఆ కొంచారు కృష్ణ, స్వాతి, ఘంటాడి బోస్‌బాబు, గోర్ల నరేష్, సింత రాము, నారాయణరావు, క్రమంలో తనతోపాటు పనిచేస్తున్న పార్వతి వారిని అడ్డుకోబోయిందని, దీంతో వారు పార్వతిపై కూడా దాడికి దిగారన్నారు. అప్పుడు తాను అడ్డుపడితే నా డ్రెస్ గుంజి నన్ను కొట్టి అసభ్య పదజాలంతో దుర్భాషలాడుతూ తిట్టారని, కులం పేరుతో దూషించడంతో పాటు నా చెయ్యిని లాగి మెలిపెట్టారు. నన్ను గట్టిగా పిడికిలితో కడుపులో గుద్దారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిలో నాకు తీవ్రంగా దెబ్బలు తగలడంతో ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అనంతరం ఆస్పత్రిలో వైద్యం చెయించుకున్నానని అన్నారు. వీరి వలన నాకు ప్రాణహాని ఉందని, అధికారులు స్పందించి తగు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.






## డైరీ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట ఏజెన్సీ, జనవరి 11, ప్రభాతవార్త:**

విశ్రాంత ఉద్యోగుల సంఘం దమ్మపేట మండలశాఖ డైరీని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆవిష్కరించారు. గురువారం గండుగులపల్లిలోని ఎమ్మెల్యే జారె ఆదినారాయణను విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావెళ్ల అజయ్ కుమార్ ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విశ్రాంత ఉద్యోగుల 2024 డైరీని జారె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి చక్రపు సూర్యనారాయణ, హైదర్, లక్ష్మమ్మ, రామచంద్రరావు, కాక వీరభద్రం, కృష్ణయ్యలు పాల్గొన్నారు.

## చిన్నగొల్లగూడెం గ్రామాన్ని పంచాయతి చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**దమ్మపేట ఏజెన్సీ, జనవరి 11, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చిన్నగొల్లగూడెం గ్రామాన్ని పంచాయతీ కేటాయించాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు ఆయన స్వగృహంలో చిన్నగొల్లగూడెం గ్రామ ప్రముఖులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ప్రస్తుతం మా గ్రామం పెద్దగొల్లగూడెం గ్రామ పంచాయతీలో ఉందని, చిన్న గొల్లగూడెం గ్రామంలో 835 మంది ప్రజలు ఉన్నారని 570 మంది ఓటర్లం ఉన్నామని, చిన్నగొల్లగూడెం గ్రామాన్ని పంచాయతీ చేయాలని తద్వారా మా గ్రామాన్ని అభివృద్ధిచేసుకోవడం జరుగుతుందని అన్నారు.

## సీఐటీయూ కృషి ఫలితంగా... కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ

**కొత్తగూడెం, జనవరి 11 - ప్రభాతవార్త:**

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సీఐటీయూ) చేసిన కృషి ఫలితంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించేఉ కృషి ప్రారంభమైందని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు తెలిపారు. ఇందులో భాగంగా హైదరాబాద్ ఈఎస్ఐ రీజినల్ డైరెక్టర్ కార్యాలయం అధికారి ప్రశాంత్, వరంగల్ బ్రాంచ్ మేనేజర్ సాయిల బృందం కొత్తగూడెం ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి కాంట్రాక్టు కార్మికుల వివరాలను సేకరించారు. సింగరేణి డిప్యూటీ జీఎం పర్సనల్ వరప్రసాద్, ఇతర పర్సనల్ అధికారులతో చర్చించారు. ఈ ప్రతినిధి బృందంలో బి.మధు, వీరన్న, శ్యాంకుమార్, తాజుద్దీన్, శ్రీను, పవన్ తదితరులు పాల్గొన్నారు. ఈఎస్ఐ అమలు చేసేందుకు కృషి చేసిన ఈఎస్ఐ బోర్డు మెంబర్ సీఐటీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ నంది చౌదరి, ఈఎస్ఐ రీజినల్ డైరెక్టర్ కార్యాలయం హైదరాబాద్ అధికారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ఫారెస్ట్ ప్లాంటేషన్ ప్రాంతాల్ని పరిశీలించిన అటవీ విజిలెన్స్ అధికారులు

- ప్లాంటేషన్ పరిరక్షణకు విస్తృతమైన చర్యలు -హైటెక్ టెక్నాలజీ ద్వారా ప్లాంటేషన్ రక్షణ-నష్టం చేకూర్చిన వారిపై చర్యలు : ఎఫ్ఆర్వో

కారేపలి, జనవరి 11, ప్రభాతవార్త : కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని ఊటవాగు, ఎర్రబోడు ఫారెస్ట్ ప్లాంటేషన్ ప్రాంతాల్ని అటవీ శాఖ ఉన్నత అధికారులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంటేషన్‌కు సంబందించిన చెట్లు నరికి వేసిన ప్రాంతాన్ని పరిశీలించడంతో పాటు అటవీ శాఖ తీసుకున్న చర్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్లాంటేషన్ సందర్శించిన వారిలో అటవీ శాఖ విజిలెన్స అధికారి ఏలుసింగ్ మేరు



భద్రాద్రి కొత్తగూడెం సీసీఎఫ్ భీమా నాయక్, డీఎఫ్ఓ సిద్దార్ధ రెడ్డిలు ఉన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో అటవీ శాఖ సిబ్బందికి ఫారెస్ట్ ప్లాంటేషన్‌లో చెట్లు నరికిన పలువురు సీపీఎం కార్యాలయంలో ఉన్నారని సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న అటవీ సిబ్బందికి సీపీఎం నేతలకు మధ్య జరిగిన పరిణామాలు విధితమే. ఈ క్రమంలో పూర్తి సమాచారం తెలుసుకునేందుకు వీలుగా అటవీ అదికారులు ప్లాంటేషన్‌ను సందర్శించి పూర్తి వివరాలను



తెలుసుకున్నారు. కొన్ని సంవత్సరాలుగా అటవీ శాఖ పరిధిలో గల 40హెక్టార్లలో ప్లాంటేషన్ మొక్కలను ఏర్పాటు చేశారు. 2009వ సంవత్సరంలో ఆ ప్రాంతాల్లో పెన్సింగ్ వేసినట్లు నాటారు. ఇటీవల అటవీ శాఖ ప్లాంటేషన్ నిరక్షణలో భాగంగా హైటెక్ టెక్నాలజీని వినియోగించి ప్లాంటేషన్ ఏరియాలో ఏం జరుగుతుందనే విషయాన్ని ఎప్పటికప్పుడు గమనించే విధంగా చర్యలు చేపట్టారు. ప్లాంటేషన్‌లు చెట్ల పురోగతితో పాటు వేటగాళ్ళు అటవీ ప్రాంతాల్లో జంతువుల కోసం వినియోగించే వేట ఉచ్చులకు సంబంధించి ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. కాగా ఇటీవల కొందరు వ్యక్తులు సుమారు 15ఎకరాల పరిధిలో అటవీ శాఖ పర్యవేక్షిస్తున్న ప్లాంటేషన్‌ను నరికి వేయడంతో పాటు డ్యామేజ్ చేశారని, అటవీ సిబ్బంది పలువురిపై కేసు నమోదు చేశారు. దీంతో సంబంధిత వ్యక్తులను కోర్టులో హాజరు పరిచేందుకు అటవీ అధికారులు సమాయత్తమయ్యారు. దీనికి సంబందించి రేంజ్ ఆఫీసర్ సిద్దార్ధరెడ్డి గురువారం విలేకరులతో మాట్లాడుతూ.... ఇటీవల 6గురు వ్యక్తులు ప్లాంటేషన్ మొక్కలను నరికి వేశారని అభియోగంపై కేసులు నమోదు చేసామన్నారు. మొక్కలు నిరిక వేసిన కేసులో సంబంధిత



వ్యక్తులలో ఒక్కొక్కరిపై గతంలో 3కేసులు నమోదైనాయన్నారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అటవీ శాఖ పర్యవేక్షణలో ఉన్న ప్లాంటేషన్‌లో చెట్టు నరకటం లాంటివి చేపడితే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

# మాధవరం జెడిపివి కబడ్డీ జట్టుకు గోల్డ్ మెడల్

**ఇండియా గేమ్స్ కు ముగ్గురు ఎంపిక**
**అభినందించిన ఉపాధ్యాయ సిబ్బంది**
**డోలమైట్ మైన్స్ యాజమాన్యం**

కారేపల్లి,జనవరి 11, ప్రభాతవార్త : వివిధ పాఠశాలల జాతీయ ఆటల పోటీలలో భాగంగా అండర్ 14విభాగంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఘజియాబాద్ వద్ద రిగని పోటీలో సింగరేని మండలం మాదారం జెడిఏవి విద్యార్థులు కబడ్డీ జట్టు అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ మాధవి గురువారం తెలిపారు. మాదారం గ్రామంలో పాఠశాల వద్ద మాట్లాడుతూ.... ఈ నెల 8,9వ తేదీలలో



ఘజియాబాద్‌లో 20రాష్ట్రాలకు చెందిన అంతర్ పాఠశాలల విభాగం పోటీలు నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి క్రీడాకారులు ఎంపిక చేయగా మాదారం జెడిఏవి పాఠశాలకు చెందిన 5గురు విద్యార్థులు సందీప్ కెప్టెన్ ఆధ్వర్యంలో దినేష్, రాకేష్, వరుణ్, ఉదయ్, కిరణ్‌లతో పాటు వేరే జిల్లాలకు చెందిన ఇరువురు విద్యార్థులు ఆడిన కబడ్డీ జట్టు పైనల్‌లో గెలుపొంది గోల్డ్ మెడల్ సాధించారు. ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన సందీప్, దినేష్, రాకేష్‌లను త్వరలో జరగనున్న జాతీయస్థాయి కె లో ఇండియా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులు సాధించిన విజయం పట్ల ప్రిన్సిపాల్ మాధవితో పాటు డోలమైట్ మైన్ డీజీఎం శివకుమార్, జయరాజు, పాఠశాల ఉపాధ్యాయులు పి నర్సింహారావు, వీరబాబు, యు శ్రీనివాస్, దామోదర్, విక్టోరియా, యశోధ పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

## పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సాహావాస కూడిక

కారేపల్లి,జనవరి 11, ప్రభాతవార్త : మండల పరిధిలోని గేటు కారేపల్లిలో నూతన మందిర నిర్మాణ స్ధలంలో పాస్టర్ షాలేము ఆధ్వర్యంలో గురువారం సింగరేణి మండల పాస్టర్స్ ఫెలోషిప్ సహావాస కూడిక గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ గాడ్సన్ మాట్లాడుతూ... ప్రభు యేసు మార్గంలో మనము నడవాలని ఆయన చూపించిన ప్రేమను మనమందరం అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ వ్యవస్ధాపకులు తన్నీరు మధుసూదన్‌రావు, బి సైమన్ షీటర్ అధ్యక్షులు ఎనగంటి షాలేమురాజు, ప్రధాన కార్యదర్శి విలియం కేరి, సహాయ కార్యదర్శి ఉపాధ్యక్షులు స్టీపెన్ పాల్, మోషే, కోశాధికారి రైటర్ జాషువా, వర్కింగ్ ప్రెసిడెంట్ జాన్‌ప్రకాష్,



గాడ్జన్, కోఆర్డినేటర్ లాజరస్, యాకోబు, ఆదామ్, సలహాదారులు ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.




## క్షయ వ్యాధి నిర్మూలనకు పాటుపడాలి...



కారేపల్లి,జనవరి 11,, ప్రభాతవార్త : క్షయ వ్యాధి బారినపడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి వి సుబ్బారావు గురువారం తెలిపారు. మండల పరిధిలోని గుట్ట కింద గుంపు గ్రామ పంచాయితీలో క్షయవ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించుటకై కళాజాత బృందంతో కార్యక్రమాన్ని నిర్వహించి టీబీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాజాత బృందంచే పాటల రూపంలో క్షయ వ్యాధిపై అవగాహన కల్పించి, తగు జాగ్రత్తలను సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అదికారి సుబ్బారావు మాట్లాడుతూ.... క్షయ వ్యాధి అంతమే మన లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని, ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి తగు జాగ్రత్తలను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు డా॥ సురేష్, మెడికల్ ఆఫీసర్ సురేష్, సూపర్‌వైజర్ సూర్యం, సీహెచ్‌వో భద్రయ్య, వరైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేసుకోండి...



కారేపల్లి, జనవరి 11, ప్రభాతవార్త : వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ పట్టభద్రులు తమ ఓటు కోసం ధరఖాస్తు చేసుకోవాలని మండల తహాశీల్దార్ వంకాయల సురేష్‌కుమార్ గురువారం పేర్కొన్నారు. సింగరేణి మండల కేంద్రంలో పట్టబద్రుల ఓట్లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ.... ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో ఓటు వేసేందుకు తమ ఓటు హక్కును దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి 6వ తేదీ వరకు గడువు ఉందన్నారు. దరఖాస్తుదారులు జనవరి 1. 2020వ తేదీ వరకు డిగ్రీ పూర్తి చేసి ఉండాలని, వారు మాత్రమే ప్రస్తుతం ఓటు హక్కుకు అర్హులుగా అవుతారన్నారు. గతంలో ఓటు వేసిన ఓటర్లు సైతం మరల ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైనన కానీ, తహాశీల్దార్ కార్యాలయంలో ధరకాస్తుల ద్వారా కానీ ఈ ఓటు హక్కు నమోదుకు అవకాశం ఉందన్నారు. ధరఖాస్తుదారులు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, డిగ్రీ సర్టిపికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలు జత చేయాల్సి ఉంటుందన్నారు. ఆన్‌లైన్ ధరఖాస్తు చేసుకునే వారు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారికి వెబ్‌సైట్‌లోనే ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# గోదా అమ్మవారికి మహిళా భక్తులచే చీర వొడి నింపు కార్యక్రమం

వైరా,జనవరి11,ప్రభాతవార్త: వైరా శ్రీకోదండ రామాలయంలో గురువారం మాలే మాణివన్న మాలల మార్పు విశేష పాశుర సందర్భంగా ఆలయంలో వేంచేసిన గోదాదేవి అమ్మవారికి మహిళా భక్తులచే ఓడి నింపు మహోత్సవం జరిగింది. భక్తులు చీర గాజులు దేవి అమ్మవారికి ఫల పుష్పాలంకరణ సామాగ్రి సౌభాగ్య సౌగంధ ద్రవ్యములు అమ్మవారికి భక్తిపూర్వకంగా అందజేశారు. వైరా వికాస తరంగిణి శాఖ వారి ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు వాసవి కళ్యాణ మండపంలో అమ్మవారికి జాకెట్లు ముక్క,



మంగళ ద్రవ్యాలు ఎండుకొబ్బరి చిప్పలు, పసుపు కుంకుమ ఒడి బియ్యం తీసుకొని వచ్చి అమ్మవారికి అందజేశారు. అక్కడ నుండి మహిళా భక్తులు మేళతాళాలతో కోలాట నాట్యాలతో సంకీర్తన పూర్వకంగా



శోభయాత్రగా బయల్దేరి శ్రీకోదండ రామాలయానికి చేరుకొని గోదా అమ్మవారి ఒడి బియ్యాన్ని సమర్పించి గోదా మాత అమ్మవారిని కనులారా తిలకించి తీర్ధ ప్రసాదాలు ఆరుట్ల సతీష్‌కుమార్‌చార్యులచే స్వీకరించారు. అమ్మవారి కృప ద్వారా నిత్య సౌభాగ్యము ఆయురారోగ్యము, అష్టైశ్వర్యములు ఆచార్య మంగళశాసనము పొంది ఆనందించారు. శోభయాత్రలో వాసవి మహిళా మండలి సభ్యులు భక్తులు కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రులలో వైద్యం అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించొద్దు...

**- నిత్యం ప్రభుత్వాసుపత్రులను పర్యవేక్షిస్తుంటాను..**

**- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

*పెనుబల్లి, జనవరి 11, ప్రభాతవార్త*

"ప్రభుత్వాసుపత్రులలో వైద్యం అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించొద్దని, నిత్యం ప్రభుత్వాసుపత్రులను పర్యవేక్షిస్తుంటానని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన పెనుబల్లి ప్రభుత్వాసుపత్రిని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఓసి రూమ్, ఇన్ పేషెంట్స్ రూమ్స్, పేషెంట్లను, హాస్పటల్ పరిశుభ్రత విధానాన్ని పరిశీలించారు. అనంతరం హాస్పటల్ డాక్టర్లు, నర్స్, స్టాఫ్ సిబ్బంది రికార్డులను పరిశీలించారు. పెనుబల్లి ఆసుపత్రి గురించి క్షుణ్ణంగా పరిశీలించి, హాస్పటల్ డాక్టర్లకి, స్టాఫ్



నర్సులకు పలు సలహాలు, సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు వైద్య సహాయం పూర్తి స్థాయిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అందుతున్న నేపథ్యంలో అనారోగ్య కారణంగా వైద్య సహాయం కోసం వచ్చే వారికి డాకర్లు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, అలసత్వం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## శ్రీరామ మాతృ సేవా సమితి సేవలు అభినందనీయం

**- నిరుపేదలకు, వృద్ధులకు దుప్పట్ల పంపిణీలో సండ్ర**

*పెనుబల్లి, జనవరి 11, ప్రభాతవార్త*

శ్రీరామ మాతృ సేవా సమితి సేవా కార్యక్రమాలు అభినందనీయం అని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన శ్రీరామ మాతృ సేవా సమితి నిర్వాహకులు ఎర్రగొర్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరుపేదలకు, వృద్ధులకు దుప్పట్ల పంపిణీలో సండ్ర పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజానికి తమ



వంతు సేవ అందించాలనే తలంపు, సంకల్పంతో ప్రతి ఏడాది శ్రీరామ మాతృ సేవా సమితి చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం అని కొనియాడారు. సేవా కార్యక్రమాలకు తమ అండ ఎల్లప్పుడూ ఉంటుందని, శ్రీరామ మాతృ సేవా సమితి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సేవా కార్యక్రమాలను చేస్తున్న వారిని ప్రోత్సహిస్తూ, చేయూతనిస్తున్న ప్రతి



ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, ఎంపిపి లక్కినేని అలేఖ్యా వినీల్, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, తావు నాయక్, భూక్యా ప్రసాద్, గోవిందరావు, పెనుబల్లి ఫొటో స్టూడియో అధ్యక్షులు వేముల నరసింహారావు, మందడపు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర పర్యటన, పరామర్శలు

*పెనుబల్లి, జనవరి 11, ప్రభాతవార్త*

మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మండల పరిధిలోని పలు గ్రామాల్లోని పలు కుటుంబాలను గురువారం పరామర్శించారు. ఎడ్ల బంజర, అడవిమల్లేల, వియం. బంజర్ గ్రామాలలో ఇటీవల మృతిచెందిన కుటుంబాలను పరామర్శించి, కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామి ఇచ్చారు. కల్లూరు చక్కెర



అభివృద్ధి మండలి చైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి కుమారుడు సాయి రాజీవ్‌రెడ్డి ఇటీవల అమెరికాలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన స్వగ్రామంలో పరామర్శించి వివరాలు



అడిగి తెలుసుకున్నారు. అలాగే మాజీ ఎంపిసి, జట్పిటిసి గొల్ల మండల సుజాత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే అడవిమల్లేలలో మారోజు ధనలక్ష్మి మృతిచెందగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, ఎంపిపి లక్కినేని అలేఖ్య, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మందడపు అశోక్‌కుమార్, ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు కనగాల సురేష్‌బాబు, మాజీ ఎఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, పెనుబల్లి సర్పంచ్ తేజావత్ తావూ నాయక్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్, నాయకులు కర్నాటి వీరభద్రారెడ్డి, ఆవిటి మారేశ్వరరావు, బండారుపల్లి నాగేశ్వరరావు, టివి. రామారావు, ఎడ్ల సుబ్బారావు, కొప్పుల గోవిందరావు, కారాయిగూడెం సొసైటీ మాజీ అధ్యక్షులు



చింతనిప్పు శ్రీనివాసరావు, దొడ్డపనేని రవికుమార్, కోమటి ప్రసాద్, మల్లెల శ్రీను, ఆళ్ళ అప్పారావు, తాళ్ళూరి శేఖర్‌రావు, తన్నీరు కృష్ణ, కొత్తగుండ్ల అప్పారావు, కాకటి ప్రకాష్‌రావు, ఏటుకూరు సత్యనారాయణ, ఏటుకూరి వెంకట అప్పారావు, ఏటుకూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



*తల్లాడ, జనవరి 11, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో గల యూనివర్సల్ విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా, తెలుగు సాంప్రదాయం ప్రకారం ముగ్గుల వేసి రాష్ట్ర కీర్తిని చాటారు. గెలుపొందిన విజేతలకు పాఠశాల యాజమాన్యం నగదు బహుమతులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్జిలుగా టికె. మేరీ సోఫియా, సమతా, నగేష్, జెస్సీలు వ్యవహరించగా, పాఠశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ యాకుబ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మోహన్, వై. అరుణ, నాగమణి, రోహిణి, మనీషా, రమేష్, కృష్ణవేణి, మణి, లావణ్య, బీజాన్‌బి, జాన్‌బి, సమీమ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



*తల్లాడ, జనవరి 11, ప్రభాతవార్త*

మండల పరిధిలోని ముద్దునూరు గ్రామంలో గురువారం జరిగిన ఇనపనూరి బాలకృష్ణ దశదిన కర్మకు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ అ్యక్షులు కటికి కిరణ్‌కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు హాజరై బాలకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్లబోతు రామారావు, రమేష్, జయరాజ్, షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సంక్రాంతి సెలవులు

*కల్లూరు, జనవరి 11, ప్రభాతవార్త*

ప్రభుత్వం నేటి నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించినట్లు



మండల విద్యాశాఖ అధికారి దామోదర ప్రసాద్ తెలిపారు. 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు సెలవులు ప్రకటించడం జరిగిందని, 18వ తేదీన పున:ప్రారంభం నుంచి పాఠశాలలు నడుస్తాయని వివరించారు. అదే విధంగా జూనియర్ కళాశాలలకు 13 నుంచి 17 వరకు సెలవులో ప్రకటించడం జరిగిందని, 18వ తేదీ కళాశాలలు పున:ప్రారంభమవుతాయని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలతలు తెలిపారు. సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎంఈఓ పేర్కొన్నారు.

## డేటా ఎంట్రీని పరిశీలించిన అదనపు కలెక్టర్

*కల్లూరు, జనవరి 11, ప్రభాతవార్త*



కల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తులను, గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న డేటా ఎంట్రీ ప్రక్రియను గురువారం అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31 గ్రామపంచాయితీలలో ఆన్‌లైన్ అనుసంధానం అయిన పూర్తి వివరాలను పరిశీలించారు. పూర్తి చేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపించాలని కోరారు. ఎలాంటి దోషాలు లేకుండా ఆర్జీలు ఆన్‌లైన్ అనుసంధానం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడిఓ రవికుమార్, డిప్యూటి తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఆర్ఐ స్టాలిన్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు



*కల్లూరు, జనవరి 11, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కార్యాలయాల్లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం సంక్రాంతి యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ సంక్రాంతి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాలలో పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ, రాయలకు ఘనంగా సన్మానం

## -ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత



**నేలకొండపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త):** సంక్రాంతి పర్వదినంను పురస్కరించుకుని చెరువుమాధారం గ్రామం లోని ప్రభుత్వ హైస్కూల్ నందు ఉదయసాయి ఏజెన్సీస్ ప్రొప్రయిటర్ మాటూరి సుబ్రమణ్యం సంతూర్



వారి సౌజన్యంతో నేలకొండపల్లి వాసవి కపుల్స్ క్లబ్, వాసవి క్లబ్ 2020, వాసవి క్లబ్ 2023 వారి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలు విజయవంతమైనాయి. ఈ ముగ్గుల పోటీలను డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు, టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు, టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావులను ఆయా వాసవి క్లబ్‌ల ప్రతినిధులు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందచేసి ఘనంగా సన్మానించారు. అంతకు ముందు ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులను అందచేసారు. పది మందికి కన్సోలేషన్ బహుమతులు, పోటీలో పాల్గొన్న వారందరికి బహుమతులను అందచేసారు. అలాగే, వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ గుమ్మడివల్లి శ్రీనివాస్, కేసిజిఎఫ్ కోశాధికారి మాశెట్టి వరప్రసాదు, బూర్లే పుల్లారావులను కూడా ఘనంగా సన్మానించారు. వాసవి క్లబ్స్ ద్వారా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను పలువురు వక్తలు ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు, నేలకొండపల్లి వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, డిస్ట్రిక్ ఆఫీసర్స్ దోసపాటి చంద్రశేఖర్, బోనగిరి యుగంధర్, జోన్ చైర్మన్ షరాబు పవన్‌కుమార్, కేసిజిఎఫ్ జోన్ చైర్మన్ కొత్త రమేష్, రీజియన్ చైర్మన్ గెల్లా కృష్ణారావు, రీజియన్ సెక్రటరీ కొత్త కరుణ, చెరువుమాధారం గ్రామ సర్పంచ్ ఈవూరి సుజాత, ఎంపిటిసి మెంబర్ కనమర్లపూడి పుష్పలత, వివిధ క్లబ్‌ల అధ్యక్షులు మాటూరి శేషగిరిరావు, గెల్లా మధు, గెల్లా రామకృష్ణ, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ నాయకులు మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజినీ, గుడిబోయిన వెంకటేశ్వర్లు, ఈవూరి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## హెచ్ఐవి/ఎయిడ్స్, సుఖవ్యాధులు, క్షయలపై అవగాహన సదస్సు



ముదిగొండ, జనవరి 11, (ప్రభాతవార్త) ః వైఆర్‌జీ-కేర్ లింక్‌వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో సర్పంచ్ సహకారంతో వల్లభి గ్రామంలో హెచ్ఐవి/ఎయిడ్స్, సుఖవ్యాధులు, క్షయలపై అవగాహన సదస్సు గురువారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో లింక్‌వర్కర్స్ స్కీం డీఆర్పో శివయ్య మాట్లాడుతూ.... ప్రజలకు హెచ్ఐవి/ఎయిడ్స్, క్షయలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు 6నెలలకు ఒక్కసారి దగ్గరలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా హెచ్ఐవి రక్త పరీక్షలు చేయించుకొని తమ యొక్క వ్యక్తిగత స్థితిని తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్రిష్ణకుమారి, లింక్ వర్కర్స్ స్కీం డీఆర్పీ శివయ్య, లింక్ వర్కర్స్ కె సౌజన్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 13న కామేపల్లిలో కాంగ్రెస్ నేత భూక్యా లాలునాయక్ సంతాప సభ

**కామేపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త):** కామేపల్లి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా లాలు నాయక్ సంతాప సభను ఈ నెల 13న ఉదయం 10:30గంటలకు గ్రామ శాఖ, మండల కాంగ్రెస్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు గురువారం తెలిపారు. సంతాప సభలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్, మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సంతాప సభలో జిల్లా, నియోజకవర్గ, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, ఇతర రాజకీయ పార్టీల నాయకులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## 13న పొన్నెకల్లు క్రాస్ రోడ్‌లో ముగ్గుల పోటీలు

**కామేపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త):** కామేపల్లి మండలం పొన్నెకల్లు క్రాస్ రోడ్‌లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలకు సూపర్ మార్కెట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఇస్లావత్ కుమార్‌బాబు సహకారంతో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఇస్లావత్ రాంబాబు, ఇస్లావత్ శేఖర్‌బాబు లు గురువారం తెలిపారు. పొన్నెకల్లు, బర్లగూడెం గ్రామాలకు చెందిన మహిళలు ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 13న మధ్యాహ్నం 3గంటల నుండి ముగ్గుల పోటీలు శేఖర్ సూపర్‌మార్కెట్ వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదని, పాల్గొనే మహిళలకు రంగులను కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రూ.2,016లు, ద్వితీయ బహుమతిగా రూ.1,516లు, తృతీయ బహుమతిగా రూ.1,016లను చెల్లించటం జరుగుతుందన్నారు. సంక్రాంతి వైభవాన్ని చాటి చెప్పేందుకు, మహిళల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు, ఏజెన్సీ ప్రాంతంలో ముగ్గుల పోటీలకు ప్రాధాన్యత కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులు టెక్నాలజీని ఉపయోగించుకుని సులభంగా పాఠాలు నేర్చుకోవాలి

## -ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపహాడ్, (ప్రభాతవార్త) :** బూర్గంపహాడ్ మండలంలోని జిల్లా పరిషత్ మోరంపల్లి బంజర ఉన్నత పాఠశాలలో ఇంటెరాక్టెడ్ ఫ్లాట్ పానెల్స్‌ను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. విద్యార్థులు టెక్నాలజీని ఉపయోగించుకుని సులభంగా పాఠాలు నేర్చుకోవాలని, బాగా చదువుకోవాలని, చదువుతోనే అన్ని సాధ్యమని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ పాఠశాల స్వచ్ఛ పాఠశాలగా గుర్తింపు పొందినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ బృందాన్ని కలిసి అభినందించారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి డ్రామా పోటీలలో గెలుపొందిన ప్రైజ్‌మనీని ప్రధానోపాధ్యాయులకు అందించడం జరిగింది. రోటరాక్ట్ సారపాక నిర్వహించిన ప్రజ్ఞ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులు చైతన్యలహరి, 7వ తరగతి, యశ్వంత్‌కుమార్, 9వ తరగతికి ప్రైజులు అందజేశారు. పాఠశాలలో పనిచేయుచున్న గణిత ఉపాధ్యాయుడు భాస్కర్, జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలో ప్రథమ బహుమతి చేజిక్కించుకున్నారు. ఎమ్మెల్యే భాస్కర్‌కు కప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ అధ్యక్షుడు సుబ్బిరామిరెడ్డి, ఎస్ఎంసీ చైర్‌పర్సన్, వైస్ చైర్ పర్సన్, నేస్తం, చేయూత, ట్రస్ట్ చైర్మన్‌లు, పుర ప్రముఖులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో కూడారై ఉత్సవం



**నేలకొండపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త):** ధనర్మాసంను పురస్కరించుకుని నేలకొండపల్లి లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం నందు గురువారం కూడారై ఉత్సవంను ఘనంగా నిర్వహించారు. ఉదయం 6గంటల నుంచి 8గంటల వరకు కూడారై ఉత్సవంను అర్చకులు నిర్వహించారు. అనంతరం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తులసి సహస్ర నామార్చనలు, మహిళల చేత కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం అర్చకుడు తూపురాణి మధుసూదనాచార్యులు, సహాయ అర్చకులు హేమంతాచార్యులు, దేవాదాయ శాఖ జూనియర్ అసిస్టెంట్ చిలకమర్రి లక్ష్మీకళ్యాణి, సిబ్బంది చింతేటి కృష్ణమూర్తి, పగిళ్ళ శ్రీను, తోట సత్యం, భక్తులు గెల్లా రామ్మోహనరావు, గెల్లా వెంకటేశ్వరరావు, గెల్లా కృష్ణారావు, పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## పైనంపల్లిలో ముగ్గుల పోటీలు విజయవంతం



**నేలకొండపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త):** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం పైనంపల్లి గ్రామం నందు మహిళలకు నిర్వహించినముగ్గుల పోటీలు విజయవంతమైనాయి. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, ప్రధాన కార్యదర్శి యలమద్ది లెనిన్‌బాబు, కోశాధికారి తెల్లగొర్ల చిన్న లింగస్వామి, సభ్యులు మచ్చా రఘుపతిరావు, మచ్చా రేణుక, పొన్నగాని శ్రీనివాసరావు, ఒరుగంటి నారాయణరావు, వల్లంచెట్ల భాస్కరరావు, చిట్ల భాస్కరరెడ్డి, ఉసిరికాయల శ్రీనివాసరావు, పైనంపల్లి ఎంపిటిసి మెంబర్ ఉసిరికాయల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన చట్టాలను ఉల్లంఘిస్తూ రైతులకు అన్యాయం చేస్తున్న ఐటీసీ

**బూర్గంపహాడ్, (ప్రభాతవార్త) :** ఇరవెండి గ్రామపంచాయతీ పరిధిలోని ఐటీసీ పీఎస్పీడి పేపర్ పరిశ్రమ నూతనంగా వాటర్ పైపులైన్ పనులను స్థానిక గిరిజన రైతులను సంప్రదించకుండా అనుమతి లేకుండా అక్రమంగా పైపులైన్ పనులు నిర్వహిస్తున్నదని రైతులకు సమాచారం మేరకు ఆ గ్రామంలో జరుగుతున్న వాటర్ పైపులైన్ పనులను బహుజన సమాజ్ పార్టీ నాయకులు పరిశీలించారు. బహుజన సమాజ్ పార్టీ నాయకులు కే.వీ.రమణ, గాదిద దామోదర్, పాయం సింగరాజు, పూణెం నరేష్ గిరిజన రైతులను పరామర్శించి వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు వారికి అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. కే.వీ.రమణ మాట్లాడుతూ .. రైతులకు న్యాయం చేకూర్చే బీఎస్పీ డిమాండ్‌లను నెరవేర్చకుండా గిరిజన చట్టాలను ఉల్లంఘించి రైతుల అనుమతులు లేకుండా పైపులైన్ నిర్మాణ పనులు చేపడితే ఉద్యమ కార్యాచరణ తీసుకుంటామని హెచ్చరించారు.

# అద్భుతంగా బొమ్మల కొలువు

- ఆకట్టుకున్న అష్టదశ శక్తి పీఠాలు
- మన సంస్కృతి సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవి
- మణుగూరు ఏరియా లేడీస్‌క్లబ్ బొమ్మలకొలువులో డి.హరిణి, జి.సునీత, డి.సుమతి



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి11ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఇల్లందుక్లబ్ నందు లేడీస్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం బొమ్మలకొలువు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇల్లందుక్లబ్ ఆవరణం పచ్చనితోరణాలు, ఆకర్షణీయమైన రంగవల్లులు, విద్యుత్‌దీపాల అలంకరణతో పండుగ వాతావరణాన్ని తలపించింది. అన్నిరకాల సహజసిద్ధమైన హరితశోభితంతో కళకళలాడేలా పల్లె అందాలను తలపించాయి. ప్రధాన ఆకర్షణగా అష్ట దశ శక్తి పీఠం నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ సతీమణి హరిణి, జీ. వేంకటేశ్వరెడ్డి సతీమణి సునీత, మణుగూరు ఏరియా సేవాఅధ్యక్షురాలు సుమతిలు హాజరయ్యారు. తొలుత సంయుక్తంగా దేవతాప్రతిమలకు జ్యోతిప్రజ్వళన చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఈ వేడుకను ఉద్ధేశించి వారు మాట్లాడుతూ బొమ్మలకొలువు అద్భుతంగా ఉందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు ఎంతో విశిష్టమైనవన్నారు. మణుగూరు ఏరియా లేడీస్‌క్లబ్ సభ్యులు ప్రతిసంవత్సరం సంక్రాంతి సంబరాల్లో భాగంగా బొమ్మలకొలువును ఎంతో వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నిపనులను పక్కనపెట్టి ఇల్లందు లేడీస్‌క్లబ్ కమిటీ సభ్యులు ఎంతో శ్రద్ధాశక్తులు, భక్తిభావంతో కళాత్మకత ఉట్టిపడేలా బొమ్మలకొలువును తీర్చిదిద్దడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా అష్ట దశ శక్తి పీఠాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని అన్నారు. ముందుతరాలవారికి బొమ్మల కొలువును, ఆచారవ్యవహారాలను పరిచయం చేయడంలో మహిళలే ముఖ్యభూమిక పోషిస్తున్నారన్నారు. మనం ఏప్రాంతంలో ఉన్నా, ఎంత బిజీగా ఉన్నా, మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించే బాధ్యత అందరిపై ఉందని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ముందుతరాలవారికి మహిళలు మన సంస్కృతి సంప్రదాయాలను అందించాలన్నారు. ఈ సందర్భంగా మహిళలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు



అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సేవా అధ్యక్షురాలు మధురవాణి, ఇల్లందు ఏరియా సేవాఅధ్యక్షురాలు నిమ్మి జాన్ ఆనంద్, ఆయా ఏరియాల లేడీస్‌క్లబ్‌ల సెక్రటరీలు, సభ్యులు బి, కవిత, అంజలి, సునీత, మణి, స్వర్ణ, ఫ్యానీ. అరుణ, లక్ష్మీ, శోభ, సరిత, మణుగూరు ఏరియా అధికారులు ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య, ఏరియా అధికారులు యం. నర్సిరెడ్డి, లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, వీరభద్రుడు, ఇల్లందు లేడీస్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మనోహరంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## సకాలంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

-మణుగూరు ఏరియా మినిస్టియల్ స్టాఫ్ సమావేశంలో డీజీఎం(పర్సనల్) సలగల రమేష్



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి11ః**

సకాలంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ అన్నారు. ఆయన గురువారం జీఎం కార్యాలయంలోని ఆయా డిపార్ట్‌మెంట్‌ల మినిస్ట్రియల్ స్టాఫ్ సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఏరియాలో పనిచేసే అన్ని రకాల విభాగాల్లోని ఉద్యోగులకు సంబంధించిన సమస్యల పరిష్కారం సమర్ధవంతంగా చేయాలన్నారు. అన్ని పనులు కంపెనీ నియమ నిబంధనల ప్రకారం చేయాలని, అన్ని రకాల పాలసీలు అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆయా విభాగాల ఏరియా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్య సంఘ జిల్లా కార్యవర్గం ఎన్నిక

జిల్లా అధ్యక్షులుగా శేషగిరిరావు

**ఖమ్మం విద్యావిభాగం, జనవరి 11, ప్రభాతవార్త ః**

తెలంగాణ ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్య సంఘ ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా సీహెచ్ శేషగిరిరావు ఏకగ్రీవంగా ఎన్నిక, కార్యదర్శిగా గొల్లపూడి జగదీష్, కోశాధికారిగా ఎన్ వీరభద్రంలు ఎన్నికైయ్యారు. ఖమ్మం ఈసీ 1గా ఎం వీరారెడ్డి, ఈసీ2 పి ప్రవీణ్‌రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం ఈసీ ఎం కోటేశ్వరరావు, ఉపాధ్యక్షు లుగా ఎం అనిల్‌కుమార్, ఎం దుర్గారావు, ఎం మామండ్రరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఆర్ సతీష్‌బాబు, ఎం నాగిరెడ్డి, సహాయ కార్యద ర్శులుగా ఎం చైతన్య, ఎం రవిలు ఎన్నికైయ్యారు. ఈ ఎన్నికల ప్రక్రియకు రాష్ట్ర టీపీఐఎంఎ ప్రధాన కార్యదర్శి జి తిరుపతిరావు పరిశీలకులుగా హాజరైయ్యారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం వీరారెడ్డి ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఉభయ జిల్లాల నుండి అత్యధిక సంఖ్యలో కరస్పాండెంట్లు హాజరైయ్యారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులను అభినందించారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు





**ఖమ్మం విద్యావిభాగం, జనవరి 11, ప్రభాతవార్త ః**

స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబురాలు ఆనందోత్సవాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పంచెకట్టు, సాంప్రదాయ చీరకట్టులో పాఠశాల చిన్నారులు ఈ వేడుకలలో నూతన శోభను సంతరించుకున్నారు. అనంతరం విద్యార్థులంతా బోగిమంటలు వేసి ఉత్సాహంగా గడిపారు. చిన్నారులకు బోగి పండ్లు పోసి, బొమ్మల కొలువు పెట్టారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ... తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతిని 3రోజుల పాటు భోగి, సంక్రాంతి, కనుమ సర్వదినాలుగా జరుపుకుంటున్నామన్నారు. మన తెలుగు సాంప్రదాయాలను ముందు తరాలకు అందించడానికి ఈ సంక్రాంతి పర్వదిన వేడుకలు ఉత్సాహంగా ఊరూరా జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం, ప్రభాతవార్త**



గత ఏడాది గుండెపోటుతో మరణించిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సైయద్ హసన్ ఆలీ కుటుంబ సభ్యులకు ఎనిమిది లక్షల రూపాయలు భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కును గురువారం పోలీస్ కమి షనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో కార్యాలయ ఏవో అక్తరూనీసాబేగం పాల్గొన్నారు.